ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి 11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

CELEBRATING 11TH YEAR ANNIVERSARY

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక  PEN POWER TELUGU DAILY  ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 81 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | గురువారం 27 నవంబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :81 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | THU 27 NOVEMBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## హాంగ్‌కాంగ్‌లోని 35 అంతస్తుల భవనంలో భారీ అగ్ని ప్రమాదం.. 13 మంది దుర్మరణం

- ఎగసిపడిన మంటలు
- వందలాది మందికి తాత్కాలిక ఆశ్రయాలను ఏర్పాటు చేసిన అధికారులు
- సంఘటన స్థలానికి చేరుకున్న 128 అగ్నిమాపక వాహనాలు, 57 అంబులెన్సులు



పెన్ పవర్ డెస్క్:హాంగ్‌కాంగ్‌లోని 35 అంతస్తుల హౌసింగ్ కాం ప్లెక్స్‌లో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో 13 మంది మృతి చెందారు. మరికొందరు మంటల్లో చిక్కుకున్నట్లు సమాచారం. సంఘటన స్థలంలోనే తొమ్మిది మంది మరణించగా,

వివరాలు 2లో..

## యాంటీ షిప్ బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించాం

- ఈ ప్రయోగం దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింతగా పెంచిందన్న రక్షణ శాఖ
- భూమిపై, సముద్రంపై ఉన్న లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించగలదని వెల్లడి
- క్షిపణి ప్రయోగం విజయవంతం కావడంతో శాస్త్రవేత్తలకు అధ్యక్షుడు, ప్రధాని అభినందనలు



పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్ సైన్యం యాంటీ-షిప్ బాలిస్టిక్ క్షిపణిని విజయ వంతంగా పరీక్షించినట్లు ప్రకటించింది. ఈ పరీక్షను మంగళవారం

వివరాలు 2లో..



## చంద్రబాబుకు రైతుల ఉసురు తగులుతుంది

- కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదన్న జగన్
- టన్ను రూ.30 వేలు పలికిన అరటి ఇప్పుడు రూ.2 వేలకే పరిమితమైందని ఆవేదన
- 18 నెలల్లో రైతులకు ఒక్క రూపాయి ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వలేదని విమర్శ

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని, కూటమి ప్రభుత్వ పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అరటి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈరోజు తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పులివెందుల సమీపంలోని బ్రాహ్మణపల్లెలో అరటి తోటలను పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో టన్ను అరటి ధర రూ.30 వేల వరకు పలికిందని గుర్తు చేశారు. అరటి ఎగుమతుల కోసం అనంతపురం-ఢిల్లీ, తాడిపత్రి-ముంబైకి ప్రత్యేక రైళ్లను కూడా నడిపామని, కానీ ఇప్పుడు టన్ను రూ.2 వేలకు కూడా కొనేవారు లేక పంట చెట్లపైనే మాగిపోతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి రైతులపై ప్రేమ లేకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు.గత 18 నెలల

వివరాలు 2లో..




# ఏపీ అసెంబ్లీలో అదరగొట్టిన విద్యార్థులు..



## నిజమైన సభను తలపించిన 'మాక్ అసెంబ్లీ'

- రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో 'మాక్ శాసనసభ'
- 175 నియోజకవర్గాల నుంచి విద్యార్థులు పాల్గొని అసెంబ్లీ కార్యకలాపాలు నిర్వహణ
- స్పీకర్ ఎన్నిక, ప్రశ్నోత్తరాలు, బిల్లుల ఆమోదంతో ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన సభ
- రెండు కీలక బిల్లులపై వాడివేడి చర్చ.. ఆందోళనకు దిగిన ప్రతిపక్ష సభ్యులు
- పిల్లల కోసం భారత రాజ్యాంగం పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:చట్టాలు చేయడం ముఖ్యం కాదు, వాటిని పాటించడమే అత్యంత ప్రధానం. ప్రతిపక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మాణాత్మకంగా పరిష్కారం చూపినప్పుడే అది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ స్ఫూర్తిని చాటుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలోని రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. రాజ్యాంగ విలువలు, చట్టసభల కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న ఆలోచనకు ఇది రూపం దాల్చింది. నిజమైన అసెంబ్లీని తలపించేలా సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ వాగ్ధాటితో, విషయ పరిజ్ఞానంతో అందరినీ ఆకట్టుకున్నారు.

వివరాలు 2లో..

### శంకరగుప్తం డ్రెయిన్‌పై

## పవన్ దృష్టి..

### అధికారులకు సున్నిత హెచ్చరిక



- కేశనపల్లి కొబ్బరి రైతులతో పవన్ ముఖాముఖి
- కోనసీమ కొబ్బరి రైతుల గొంతుకనవుతానని వ్యాఖ్య
- సంక్రాంతి తర్వాత డ్రెయిన్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ

వివరాలు 2లో..

## లెక్చరర్ కాను.. ఎమ్మెల్యే అవుతానని చెప్పి గెలిచా



- అసెంబ్లీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు
- మాక్ అసెంబ్లీ నిర్వహించిన 175 నియోజకవర్గాల విద్యార్థులు
- మా ఎమ్మెల్యేల కన్నా మీరే బాగా చేశారన్న సీఎం చంద్రబాబు
- 28 ఏళ్లకే ఎమ్మెల్యే అయ్యానని గుర్తుచేసుకున్న సీఎం
- ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని విద్యార్థులకు పిలుపు

వివరాలు 2లో..

## ఐ-బొమ్మ రవిపై ఐదు కేసులు..

### మరో కేసులో 14 రోజుల రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు

- రెండో కేసులో కోర్టులో హాజరుపరిచిన సైబర్ క్రైమ్ పోలీసులు
- మిగిలిన మూడు కేసులకు సంబంధించి పీటీ వారెంట్ దాఖలు
- కోర్టు అనుమతితో మిగిలిన మూడు కేసుల్లోనూ అరెస్టు చూపనున్న సైబర్ క్రైమ్ పోలీసులు




పెన్ పవర్ డెస్క్:పైరసీ వెబ్‌సైట్ ఐ-బొమ్మ నిర్వాహకుడు రవికి నాంపల్లి కోర్టు మరో కేసులో 14 రోజుల రిమాండ్ విధించింది. సైబర్ క్రైమ్ పోలీసులు

వివరాలు 2లో..

## దక్షిణ కోస్తాపై వాయుగుండం ఎఫెక్ట్... ఏపీఎస్డీఎంఏ అలర్ట్

- బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర అల్పపీడనం
- వాయుగుండంగా బలపడే అవకాశం
- శని, ఆదివారాల్లో కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు
- నెల్లూరు, తిరుపతి జిల్లాలకు ఈదురుగాలుల హెచ్చరిక
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచన



వివరాలు 2లో..

## నాకు పదవి ముఖ్యం కాదు.. పార్టీయే ముఖ్యం



- ముఖ్యమంత్రి పదవి తనకు ముఖ్యం కాదన్న డీకే శివకుమార్
- పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమని స్పష్టీకరణ
- అధికార మార్పిడిపై సరైన సమయంలో పార్టీయే నిర్ణయం తీసుకుంటుందని వెల్లడి
- కాంగ్రెస్‌లో వ్యక్తి పూజ కాదు.. పార్టీ పూజ మాత్రమే ఉంటుందని వ్యాఖ్య
- తమ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవద్దని బీజేపీ, జేడీఎస్‌కు హితవు

పెన్ పవర్ డెస్క్:కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి మార్పుపై జరుగుతున్న చర్చల నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యం కాదని, పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడమే తన ఏకైక లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. బుధవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడిన ఆయన, పార్టీ అంతర్గత వ్యవహారాలు, భవిష్యత్ వ్యూహాలపై తన అభిప్రాయాలను

వివరాలు 2లో..

## ఆర్ఎస్ఎస్ ప్రముఖుడు రామ్ లాల్ తో మంత్రి నారా లోకేశ్ సమావేశం



- ఉండవల్లి నివాసంలో జరిగిన సమావేశం
- ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ భేటీ
- దేశవ్యాప్త కార్యక్రమాలను వివరించిన రామ్ లాల్
- సమావేశంలో పాల్గొన్న పలువురు మంత్రులు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ రా ష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అఖిల భారతీయ సంపర్క్ ప్రముఖ్ రామ్ లాల్ తో సమావేశమయ్యారు.

వివరాలు 2లో..

# ఏపీ అసెంబ్లీలో అదరగొట్టిన విద్యార్థులు..

- మొదటి పేజి తరువాయి
రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఈ మాక్ అసెంబ్లీని నిర్వహించారు. ఇందులో ముఖ్యమంత్రిగా ఎం. లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా సౌమ్య, ఉపముఖ్యమంత్రిగా కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా చిన్మయి, స్పీకర్‌గా స్వాతి వ్యవహరించారు. సభాపతి ఎన్నిక నుంచి బిల్లుల ఆమోదం వరకు అన్ని ప్రక్రియలను విద్యార్థులే స్వయంగా నిర్వహించారు. అధికార, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు, సమస్యలపై చర్చలతో సభా కార్యక్రమాలు హోరాహోరీగా సాగాయి.

**స్పీకర్ ఎన్నిక.. సభా గౌరవంపై హామీ**

ముందుగా ప్రొటెం స్పీకర్ ఆధ్వర్యంలో సభ ప్రారంభమైంది. జాతీయ గీతాలాపన అనంతరం స్పీకర్ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. కోడూరు ఎమ్మెల్యేగా ఉన్న విద్యార్థి కే. లోకేశ్వర్ రెడ్డి.. కుమారి స్వాతి పేరును స్పీకర్ పదవికి ప్రతిపాదించగా, మరో సభ్యుడు బి. అనిల్ కుమార్ బలపరిచారు. స్వాతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించగానే, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఆమెను గౌరవంగా స్పీకర్ కుర్చీ వద్దకు తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్పీకర్ అధికార, ప్రతిపక్షాలకు సమానమని, సభా నిర్వహణలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతిపక్ష నేత స్పందిస్తూ.. "ప్రభుత్వం మెజారిటీతో మా గొంతు నొక్కాలని చూస్తే, మీరే మాకు రక్షణగా నిలవాలి" అని కోరారు. దీనికి స్పీకర్ బదులిస్తూ.. "ఈ కుర్చీకి కుడి, ఎడమలు ఉండవు. కేవలం రాజ్యాంగం, సభా నియమాలు మాత్రమే ఉంటాయి. ప్రతిపక్షానికి తగిన సమయం ఇస్తాను. సభా గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత" అని స్పష్టం చేశారు.

**వాడివేడిగా ప్రశ్నోత్తరాలు.. మొబైల్ వ్యసనంపై చర్చ**

స్పీకర్ ఎన్నిక తర్వాత ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ నిర్వహించారు. వ్యవసాయం, విద్య, హోం, క్రీడలు, పట్టణాభివృద్ధి వంటి పలు శాఖలకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులుగా ఉన్న విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు. ముఖ్యంగా, విద్యార్థుల్లో మొబైల్ వ్యసనంపై ఈ ఏడాది ఎన్ని కేసులు నమోదయ్యాయనే ప్రశ్నకు, వందల్లో కేసులు నమోదయ్యాయని విద్యాశాఖ మంత్రి తెలిపారు. బాధితులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, డీ-అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు పరిశీలనలో ఉందని చెప్పారు.

అయితే, మంత్రి సమాధానంపై ప్రతిపక్ష సభ్యుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ప్రభుత్వం వద్ద కచ్చితమైన లెక్కలు లేవు. మీరు పైలట్ సెంటర్లు తెరిచేలోగా విద్యార్థుల భవిష్యత్తు స్విచ్ ఆఫ్ అయిపోతుంది" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. దీంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. మంత్రి స్పందిస్తూ, "మేం విద్యార్థులను బాధితులుగా చూస్తున్నాం, మీరు అల్లరి మీద దృష్టిపెట్టారు" అంటూ బదులిచ్చారు.

**బిల్లులపై రగడ.. రంగంలోకి మార్షల్స్**

అనంతరం సభలో 'ఆంధ్రప్రదేశ్ పిల్లల ఆన్‌లైన్ భద్రత-సోషల్ మీడియా నియంత్రణ బిల్లు-2025', 'ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పర్యావరణ పరిరక్షణ చట్టం-2025' అనే రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. పర్యావరణ పరిరక్షణ బిల్లుపై ప్రతిపక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలనే నిబంధన పిల్లలపై భారం మోపడమేనని ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నిరసన తెలిపారు.

స్పీకర్ ఎంతగా విజ్ఞప్తి చేసినా వారు వెనక్కి తగ్గకపోవడంతో మార్షల్స్‌ను పిలవాల్సి వచ్చింది. మార్షల్స్ రంగప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న సభ్యులను సభ నుంచి బయటకు పంపించారు. అనంతరం మూజువాణి ఓటింగ్ ద్వారా రెండు బిల్లులకు సభ ఆమోదం తెలిపింది.

**పుస్తకావిష్కరణ.. విద్యార్థులతో మమేకమైన నేతలు**

మాక్ అసెంబ్లీ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు హాజరయ్యారు. పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'భారత రాజ్యాంగం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. మంత్రి నారా లోకేశ్ స్వయంగా విద్యార్థులకు శాసనసభ, శాసనమండలి హాళ్లను చూపించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. వారితో కలిసి భోజనం చేసి, ఫోటోలు దిగి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియపై మరుపురాని అనుభూతిని అందించింది.

## ఎడిటర్ వ్యూ

## ముంబయి మారణహోమానికి పదిహేడేళ్లు

ముంబయిలో జరిగిన మారణహోమానికి నేటితో పదిహేడేళ్లు పూర్తయింది. 2008వ సంవత్సరంలో నవంబర్ 26వ తేదీన ముంబైలో ముష్కరులు తెగబడ్డారు. బరితెగించిన ఉగ్రమూక దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో దాడులకు దిగారు. తాజ్ హోటల్ ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులకు పాల్పడ్డారు. అయితే ఈ దాడుల్లో ఎన్నో కుటుంబాలలో విషాదం నెలకొంది. అనేక మంది అమాయకులు ముష్కరుల చేతిలో అశువుల బాశారు. పదిహేడేళ్లవుతున్నా ముంబయి పేలుళ్ల గాయం నుంచి ఇంకా అనేక కుటుంబాలు కోలుకోలేదు.

**నవంబరు 26 2008న...**

2008 నవంబర్ 26వ తేదీన జరిగిన ఉగ్రదాడితో భారతదేశం వణికిపోయింది. ప్రపంచ దేశాలు కూడా ఈ ఉగ్రదాడి ని తీవ్రంగా ఖండించాయి. రాత్రి 9. 30 గంటలకు ముంబైలోని చత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ రద్దీగా ఉన్న రైల్వే స్టేషన్ లో చొరబడి ఉగ్రవాదులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. చత్రపతి శివాజీ టెర్మినస్ తో పాటు 12 చోట్ల ముష్కరుల దాడికి దిగారు. ఈ దాడుల్లో అనేక మంది అమాయకులు మరణించారు. ఏకే 47 తుపాకులని ఎక్కుపెట్టి జరిపిన కాల్పుల్లో 58 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.

**కసబ్ ను ఉరి తీసినా...**

ఊహించని దాడికి ప్రజలు అక్కడి నుంచి భయంతో పరుగులు తీశారు. అక్కడి నుండి వీధుల్లోకి వెళ్లి న ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. నారీమన్ లైట్ హౌస్ ,ఒబెరాయ్ ట్రైడెంట్, కామా హాస్పిటల్ ,తాజ్ హోటల్, లియోపోల్డ్ కేఫ్, ఇలా వరుసగా 12 చోట్ల ఏకధాటిగా కాల్పులు, బాంబుల దాడులతో ముంబై నగరం భీతిల్లి పోయింది. దాదాపు అరవై గంటల పాటు సాగిన మారణహోమంలో 166 మంది ప్రాణాలు కోల్పోగా వేలసంఖ్యలో అమాయక ప్రజలు క్షతగాత్రులయ్యారు. మరణించిన వారిలో 18 మంది భద్రతా సిబ్బంది ఉన్నారు. లష్కరే తోయిబా కు చెందిన పది మందిలో తొమ్మిది మందిని భద్రతా సిబ్బంది మట్టుబెట్టారు. ఇక ఈ ఉగ్రదాడిలో కీలకంగా వ్యవహరించిన ఉగ్రవాది అజ్మల్ కసబ్ ను ప్రాణాలతో పట్టుకున్నారు. ఈ కేసులో కసబ్ కు ఉరి శిక్ష విధించడంతో అతన్ని ఉరి తీశారు. కానీ నేటికీ ముంబయి మారణహోమం విషాదం వందలాది కుటుంబాలను వెంటాడుతూనే ఉంది.

## శంకరగుప్తం డ్రెయిన్‌పై పవన్ దృష్టి..

కోనసీమ కొబ్బరి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని, వారి గొంతుకనవుతానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. ఈరోజు కోనసీమ జిల్లాలో పర్యటించిన ఆయన, శంకరగుప్తం డ్రెయిన్ కారణంగా నష్టపోయిన కేశనపల్లి కొబ్బరి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను ఓపికగా విన్నారు.కేవలం రూ.22 కోట్ల నిధులు ఇచ్చి హడావుడి చేసేందుకు తాను రాలేదని, సమస్యను మూలాల నుంచి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పవన్ స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ తర్వాత కోనసీమ వ్యాప్తంగా ఉన్న డ్రెయిన్ల సమస్యపై పూర్తిస్థాయి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. "గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తున్నాం. అబద్ధపు మాటలు చెబితే యువత నమ్మరు" అని ఆయన వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా శంకరగుప్తం డ్రెయిన్ సమస్యపై అధికారుల తీరును పవన్ కల్యాణ్ సున్నితంగా తప్పుబట్టారు. డ్రెయిన్ ఆక్రమణలపై అధికారులు ఎందుకు దృష్టి పెట్టలేదని ప్రశ్నించారు. గతంలో ఇరిగేషన్ నిపుణుడు రోశయ్య కమిటీ ఇచ్చిన నివేదికను ఎందుకు పక్కన పెట్టారని నిలదీశారు. రైతుల సమస్యలపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.

## లెక్చరర్ కాను.. ఎమ్మెల్యే అవుతానని చెప్పి గెలిచా

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో ఈరోజు సంవిధాన్ దివస్ (రాజ్యాంగ దినోత్సవం) వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 175 నియోజకవర్గాల నుంచి ఎంపికైన విద్యార్థులు నిర్వహించిన 'మాక్ అసెంబ్లీ' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.మాక్ అసెంబ్లీని తిలకించిన అనంతరం సీఎం చంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు సభను నడిపిన తీరు అద్భుతంగా ఉందని ప్రశంసించారు. "మా ఎమ్మెల్యేలు కొన్నిసార్లు తడబడతారు. కానీ, మీరు మాత్రం ఏమాత్రం తడబడకుండా ఎంతో ఆత్మవిశ్వాసంతో మాట్లాడారు. మీ ప్రతిభ అభినందనీయం" అని అన్నారు. బాధ్యత, చైతన్యం పెంచేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. "28 ఏళ్లకే నేను ఎమ్మెల్యే అయ్యాను. లెక్చరర్ ఉద్యోగంలో చేరమని మా వైస్ ఛాన్సలర్ అడిగితే, నేను ఎమ్మెల్యే అవుతానని చెప్పి 1978లో గెలిచి చూపించాను" అని తెలిపారు. నిరంతర శ్రమ, సంక్షోభాలను ధైర్యంగా ఎదుర్కోవడం వల్లే తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా, చిన్న వయసులోనే మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఎదిగానని వివరించారు.రాజ్యాంగం దేశానికి ఆత్మలాంటిదని చంద్రబాబు పేర్కొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ముందుచూపుతో అద్భుతమైన రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. "రాజ్యాంగం ఎంత గొప్పదైనా దాన్ని అమలు చేసేవారు మంచివారు కాకపోతే చెడు ఫలితాలు వస్తాయి. అమలు చేసేవారు మంచివారైతే చెడు రాజ్యాంగమైనా మంచి ఫలితాలను ఇస్తుంది" అని అంబేద్కర్ చెప్పిన మాటలను ఆయన గుర్తుచేశారు. ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఒక వజ్రాయుధమని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## యాంటీ షిప్ బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించాం

- మొదటి పేజి తరువాయి
స్థానిక నేవీ లాంచ్ పాడ్ నుంచి నిర్వహించినట్లు ఆ దేశ మిలిటరీ విభాగం ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పీఆర్) ఒక ప్రకటనలో తెలిపింది. ఈ క్షిపణి పరీక్ష దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింతగా పెంచుతుందని పేర్కొంది.ఈ క్షిపణి భూమిపై మరియు సముద్రంపై ఉన్న లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలదని ఐఎస్‌పీఆర్ వెల్లడించింది. అంతేకాకుండా, ఇది అత్యాధునిక మార్గదర్శక సాంకేతికతతో కూడుకున్నదని తెలిపింది. ఈ క్షిపణి పరీక్ష విజయవంతం కావడం పెరుగుతున్న సాంకేతిక నైపుణ్యాన్ని ప్రతిబింబించడమే కాకుండా జాతి ప్రయోజనాలను కాపాడటంలో నేవీ యొక్క నిబద్ధతను బలోపేతం చేస్తుందని పాకిస్థాన్ నేవీ ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఈ ప్రయోగం విజయవంతం కావడంతో అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ, ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

మే నెలలో పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఆ తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీని తర్వాత పాకిస్థాన్ తన రక్షణ సామర్థ్యాలను పెంపొందించుకోవడంపై దృష్టి సారించింది.

## నాకు పదవి ముఖ్యం కాదు.. పార్టీయే ముఖ్యం

- మొదటి పేజి తరువాయి
పంచుకున్నారు."నాకు ముఖ్యమంత్రి పదవి గానీ, మరే ఇతర ఉన్నత పదవి గానీ ముఖ్యం కాదు. పార్టీలోని ప్రతి ఒక్కరితో కలిసికట్టుగా పనిచేసి, రాష్ట్రాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే ప్రధానం" అని శివకుమార్ అన్నారు. అధికార పంపకాల గురించి ఏవైనా చర్చలు జరిగితే, అవి పార్టీ నాలుగు గోడల మధ్యే జరుగుతాయని, సరైన సమయంలో పార్టీ అధిష్ఠానమే సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో వ్యక్తి పూజలకు తావులేదని, ఇక్కడ పార్టీకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని, తాను సామూహిక నాయకత్వాన్ని నమ్ముతానని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై డీకే శివకుమార్ విమర్శలు గుప్పించారు. తమ పార్టీ అంతర్గత విషయాల గురించి బీజేపీ, జేడీఎస్ నేతలు బహిరంగంగా మాట్లాడాల్సిన అవసరం లేదని, ముందు వారి సొంత సమస్యలను పరిష్కరించుకోవాలని హితవు పలికారు. "కాంగ్రెస్‌లో ఉన్నది ఒకే వర్గం, అది 'కాంగ్రెస్ వర్గం' మాత్రమే. కష్టకాలంలో పార్టీ నాకు అండగా నిలిచింది. నా గురించి ప్రతిపక్ష నేతలు ఆందోళన చెందాల్సిన పనిలేదు. నేను పక్కా కాంగ్రెస్ వాదిని" అని ఆయన అన్నారు.రానున్న 2028, 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చే వ్యూహంపై సీనియర్ నేత, ప్రజాపనుల శాఖ మంత్రి సతీశ్ జార్కిహోళితో చర్చించినట్లు శివకుమార్ వెల్లడించారు. సతీశ్ జార్కిహోళి పార్టీకి ఒక పెద్ద ఆస్తి అని, తామిద్దరం కలిసికట్టుగా పనిచేస్తామని చెప్పారు. "ఈ విజయం కోసం నేను ఒక్కడినే కష్టపడలేదు. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య నాయకత్వంలో, ఎమ్మెల్యేలందరి సమష్టి కృషితో పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ విజయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని ఆయన వివరించారు.ప్రతిపక్ష నేత ఆర్. అశోక్ చేసిన "శివకుమార్ వొక్కలిగలకు నాయకుడు కాదు" అనే వ్యాఖ్యపై స్పందిస్తూ, "నేను వొక్కలిగ నాయకుడినని ఎప్పుడూ చెప్పుకోలేదు. నేను కాంగ్రెస్ పార్టీ నాయకుడిని. కాకపోతే, ఆ కులంలో పుట్టానన్నది వాస్తవం. మనం కులానికి, మతానికి దూరంగా ఉండాలనుకున్నా, అవి మనల్ని వదిలిపెట్టవు" అని డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు.

## హాంగ్‌కాంగ్‌లోని 35 అంతస్తుల భవనంలో భారీ అగ్ని ప్రమాదం.. 13 మంది దుర్మరణం

- మొదటి పేజి తరువాయి
ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో నలుగురు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అగ్ని ప్రమాదం నుంచి బయటపడిన హౌసింగ్ కాంప్లెక్స్‌లోని వందలాది మందిని తాత్కాలిక ఆశ్రయాలకు తరలించారు.

థాయ్‌పో జిల్లాలోని ఆకాశహర్మ్యాల్లో బుధవారం మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాప్తి చెంది ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. ఆ నివాస సముదాయంలో సుమారు 2,000 ఇళ్లు ఉన్నాయని, అందులో కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని మీడియా కథనాలు వెల్లడించాయి.ఈ ఘటనను 4వ నెంబరు ప్రమాదంగా అధికారులు ప్రకటించారు. అత్యయిక పరిస్థితి ప్రకటించినప్పుడు భారీస్థాయిలో ఫైరింజన్లు, సిబ్బందిని మోహరించవలసి ఉంటుంది. ఈ నివాస సమదాయంలో దాదాపు 4,800 మంది నివసిస్తున్నారు. 128 అగ్నిమాపక వాహనాలు, 57 అంబులెన్సులను ఘటనా స్థలానికి తరలించారు. మంటల్లో చిక్కుకున్న వారిలో వృద్ధులు అధికంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## దక్షిణ కోస్తాపై వాయుగుండం ఎఫెక్ట్... ఏపీఎస్డీఎంఏ అలర్ట్

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రానున్న రోజుల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక, హిందూ మహాసముద్రం పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన ఈ అల్పపీడనం, ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ గురువారం నాటికి వాయుగుండంగా బలపడనుందని తెలిపింది.

ఆ తర్వాత 48 గంటల్లో ఇది మరింత బలపడి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి తీరాల వైపు పయనించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో గురువారం నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో గంటకు 35 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని పేర్కొన్నారు. అలాగే శని, ఆదివారాల్లో కోస్తా, రాయలసీమ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపారు.

ఈ నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మరోవైపు, మలక్కా జలసంధి సమీపంలో ఏర్పడిన 'సెన్యార్' అనే తుపాను ఇప్పటికే ఇండోనేషియా వద్ద తీరం దాటినట్లు అధికారులు తెలిపారు.

## ఆర్ఎస్ఎస్ ప్రముఖుడు రామ్ లాల్ తో మంత్రి నారా లోకేశ్ సమావేశం

- మొదటి పేజి తరువాయి
బుధవారం ఉండవల్లిలోని లోకేశ్ నివాసంలో ఈ భేటీ జరిగింది. ఇది పూర్తిగా మర్యాదపూర్వక సమావేశమని మంత్రి లోకేశ్ స్వయంగా వెల్లడించారు.ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ భేటీ జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ చేపడుతున్న కార్యక్రమాలు, సంస్థ విశిష్టత గురించి రామ్ లాల్ తనకు వివరించారని లోకేశ్ పేర్కొన్నారు.రామ్ లాల్ 2006-2019 మధ్యకాలంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా (సంస్థాగత), ఆర్ఎస్ఎస్‌లో పలు ఉన్నత పదవుల్లో పనిచేశారని లోకేశ్ గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశంలో పలువురు రాష్ట్ర మంత్రులు కూడా పాల్గొన్నట్లు ఆయన తన ప్రకటనలో తెలిపారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలను, ఫోటోలను లోకేశ్ సోషల్ మీడియాలో పంచుకున్నారు.

ఈ భేటీ సందర్భంగా లోకేశ్... మంగళగిరి చేనేత శాలువా కప్పి రామ్ లాల్ ను సత్కరించారు. ఆయనకు బాలల రాజ్యాంగం పుస్తకాన్ని బహూకరించారు.

## చంద్రబాబుకు రైతుల ఉసురు తగులుతుంది

- మొదటి పేజి తరువాయి
కాలంలో రాష్ట్రంలో 16 సార్లు విపత్తులు సంభవించినా, రైతులకు ఒక్క రూపాయి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ అందించలేదని జగన్ ఆరోపించారు. తమ హయాంలో సీజన్ ముగిసేలోపే పరిహారం అందించామని తెలిపారు. "వ్యవసాయం దండగ అని చంద్రబాబు నమ్ముతారు. అందుకే అన్నదాత సుఖీభవ హామీని నిలబెట్టుకోలేదు. రైతులు ఎరువులను సైతం బ్లాక్‌లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితిని కల్పించారు" అని మండిప డ్డారు.అరటి మాత్రమే కాకుండా మిర్చి, పసుపు, పొగాకు వంటి ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని జగన్ పేర్కొన్నారు. చంద్రబాబుకు రైతుల ఉసురు తప్పకుండా తగులుతుందని, ఈ కూటమి ప్రభుత్వం త్వరలోనే బంగాళాఖాతంలో కలవడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

## ఐ-బొమ్మ రవిపై ఐదు కేసులు..

### మరో కేసులో 14 రోజుల రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు

- మొదటి పేజి తరువాయి
ఈ రోజు రవిని కోర్టులో హాజరుపరిచారు. రవిపై సైబర్ క్రైమ్ పోలీసులు ఇదివరకే 5 కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం రెండో కేసులో అతడిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు.మిగిలిన మూడు కేసులకు సంబంధించి కూడా పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు. కోర్టు అనుమతితో ఆ మూడు కేసుల్లోనూ అరెస్టు చూపనున్నారు. రవిని పోలీసు కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. ఇదివరకే పోలీసులు రవిని ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ విచారణలో కీలక విషయాలు రాబట్టినట్లు తెలుస్తోంది.

## 13 వ వార్డు లో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం



**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు 26:** భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం 13వ వార్డు రామకృష్ణాపురం పరిసర ప్రాంతాల్లో వైసిపి 13 వ వార్డు అధ్యక్షులు సత్యాలు వెంకట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 76వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి వార్డు వైసిపి నాయకులు వంకర బాబురావు సుఖీ సురేష్ కాకర గోవిందు వానపల్లి మంగరాజు పాండురంగ శ్రీనివాస్ శెట్టి కామేష్ సూరిబాబు తదితరులు పాల్గొని రామకృష్ణాపురం ఆరిలోవ పరిసర ప్రాంతాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# అంచనాల రూపకల్పనలో ఖచ్చితత్వం అవసరం







### విశాఖలో శాసనసభ అంచనాల కమిటీ స్పష్టీకరణ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 26 :**అభివృద్ధి పనుల వేగవంతమైన అమలు కోసం అంచనాలను క్షేత్రస్థాయి అవసరాలకు అనుగు ణంగా శాస్త్రీయంగా రూపొందించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న నిధు లను సమర్థవంతంగా వినియోగించాలనే అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ అంచ నాల కమిటీ చైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొ న్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షలో ఆయన మాట్లా డారు.కమిటీ సభ్యులు ఏలూరి సాంబశివరావు, నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, వరుదు కళ్యాణి, పి.సూర్యనారాయణ రాజు కలిసి జిల్లాలో 2019%-%20 నుంచి 2021,2022 వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, నిధుల వినియోగం, నడుస్తున్న ప్రాజెక్టుల పురోగతిపై వివరాలు సేకరించారు. మొదటగా జిల్లాలోని స్థితిగతులను కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ మరియు విభాగాధిపతులు కమిటీకి సమర్పించారు.

ఖచ్చితమైన అంచనాలతోనే సత్ఫలితాలు

అంచనాలు తయారుచేసే దశలోనే జాగ్రత్తగా వ్యవహరిస్తే పనుల అమలు దశలో ఇబ్బందు లు తగ్గుతాయని, బిల్లులను వెంటనే అప్లోడ్ చేయడం ద్వారా కాలయాపన నివారించవచ్చని కమిటీ చైర్మన్ సూచించారు. సంక్షేమ పథకాల అమలు పారదర్శకంగా ఉండాలని, అభివృద్ధి కార్యక్రమాల లబ్ధి నిజమైన అర్హులకే చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.సభ్యుల సూచనలు శాఖల పై దృష్టి

ఏలూరి సాంబశివరావు: పోస్ట్ మెట్రిక్ స్కాల రిషిప్ మరింత సమర్థంగా అమలు కావాలి. జగ్జీవన్ జ్యోతి పథకం కింద ఎస్సీ వర్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పంపిణీపై పర్యవేక్షణ అవసరం. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పునఃప్రారంభంపై నివేదిక ఇవ్వాల ని సూచించారు.మద్దిపాటి వెంకటపతి రాజు: ప్రతి నెల 1న జరిగే పింఛన్ల పంపిణీలో గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందితో పాటు ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లను కూడా భాగస్వామ్యం చేయాలని అభిప్రాయపడ్డారు.

నిమ్మక జయకృష్ణ: వ్యవసాయ సంబంధిత ఫలాలను రైతులకు వేగంగా చేరవేయాలని, వినూత్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

వరుదు కళ్యాణి: కేజీహెచ్ లో ఇటీవల ఏర్ప డిన విద్యుత్ అంతరాయంపై వివరణ కోరగా, కలెక్టర్‌భూగర్భ విద్యుత్ లైన్ దెబ్బతినడం వల్ల సమస్య తలెత్తిందని, తరువాత పునరు ద్ధరించామని తెలిపారు.

మెఘాద్రిగెడ్డ రిజర్వాయర్‌పై కీలక ప్రతిపాదన

మెఘాద్రిగెడ్డ రిజర్వాయర్ ప్రస్తుతం ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఉన్నప్పటికీ, జీవీఎంసీ పర్యవేక్షణలో తాగునీటి అవసరాల కోసం పూర్తిగా వినియోగించడానికి ఇది అత్యంత అనువుగా ఉన్నదని కలెక్టర్ హరేందిర ప్రసాద్ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు.రిజర్వాయర్‌లో అవసరమైన మరమ్మతులకు నిధులు మంజూ రు చేసి, అనంతరం దాన్ని జీవీఎంసీకి అప్పగిం చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కమిటీ ప్రత్యేక నివేదిక ఇవ్వాలని ఆయన అభ్యర్థిం చారు.

విభాగాల సమగ్ర సమీక్ష

సమావేశంలో వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, ఇరిగేషన్, రూరల్ డెవలప్‌మెంట్, పబ్లిక్ హెల్త్ సహా పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు. సభ్యులు రోడ్ల నిర్మాణం, మేజిక్ డ్రెయిన్లు, తాగునీటి శుద్ధీకరణ, ప్రజారోగ్యంపై విభాగాల పనితీరును సమీక్షించి సూచనలు అందించారు.క్యాన్సర్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా విశాఖలో ప్రత్యేక పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు కోరారు.

ఈ సమావేశంలో ఏపీ శాసనసభ డిప్యూటీ సెక్రటరీ రాజ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ మ యూర్ అశోక్, ఆర్డీవో సుధాసాగర్, వీఎంఆర్డీఏ జేసీ రమేష్ బాబు, సీఈ వినయ్‌కుమార్, జీవీఎంసీ ఏడీసీ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం కి ప్రహారీ గోడ



- 5 లక్షల జెడ్పీ నిధులతో పనులు ప్రారంభం
- జెడ్పీటీసీపోతురాజుబాలయ్య

**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 26 :-** చింతపల్లి మండలం పెదబరడ పంచాయతీ పరిధిలోని కృష్ణాపురం అంగన్వాడి కేంద్రం ప్రహారీ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. సుమారు రూ.5 లక్షల జెడ్పీ నిధులతో చేపడుతున్న ఈ పనులకు స్థానిక సర్పంచ్ సమిడి గోపాల్ ఆధ్వర్యం వహించారు. ప్రధాన అతిథిగా కార్యక్రమానికి హాజరైన జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య శంకుస్థాపన చేశారు. సర్పంచ్ సమిడి గోపాల్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం చిన్నారులు రక్షిత వాతావరణంలో ఉండేందుకు ప్రహారీ అత్యవసరమైందని, ఈ విషయాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ జల్లెపల్లి సుభద్రమ్మ దృష్టికి తీసుకెళ్లగా ఆమె వెంటనే స్పందించి ప్రత్యేకంగా రూ.5 లక్షల నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు.

గ్రామాభివృద్ధి, విద్యాసంస్థల మౌలిక వసతుల బలోపేతంపై చైర్‌పర్సన్ చూపుతున్న చొరవను ప్రశంసించారు.

జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల పునాది వేస్తున్న ప్రాథమిక సంస్థలని, వీటికి అవసరమైన భద్రతా వసతులు కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రహారీ నిర్మాణం పూర్తయ్యాక పిల్లలు మరింత సురక్షిత వాతావరణంలో ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లోవరాజు, వైసీపీ నాయకులు సింహాచలం, బూరిటీ ఆదినారాయణ, పిండి రమణ, అంగన్వాడి వర్కర్ సన్యాసమ్మ, ఆయా బంగారమ్మతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరాటేలో అక్కతమ్ముడు రాష్ట్ర స్థాయిలో దుమ్మురేపిన విజయం!

### చింతపల్లి ఏకలవ్య స్కూల్ విద్యార్థుల ప్రతిభ







**స్టాఫ్ రిపోర్టర్,గూడెం కొత్త వీధి/చింతపల్లి,పెన్ పవర్, నవంబర్ 26:** కాకినాడలో 23-11-2025 తేదీన జరిగిన జెయు -జె.ఐ.టి.ఎస్.యు ఆరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కరాటే ఛాంపియన్షిప్లో చింతపల్లి మండలం ఎర్నపల్లి గ్రామానికి చెందిన అక్క తమ్ముడు అద్భుత ప్రతిభను ప్రదర్శించి పతకాలను సొంతం చేసుకున్నారు. వీరు చింతపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యను అభ్యసిస్తున్నారు.రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో హొరాహోరీగా జరిగిన స్పైరింగ్ విభాగంలో పాడి జాస్మినీ కృష్ణప్రియ (8వ తరగతి) అండర్ 14-50 కేజీల విభాగంలో అన్ని ప్రత్యర్థులను తట్టుకోని మొదటి స్థానం సాధించి బంగారు పతకం గెలుచుకుంది. అదే టోర్నమెంట్‌లో ఆమె తమ్ముడు పాడి లోహిత్ కృష్ణ (6వ తరగతి) అండర్ 12%-%30 కేజీల విభాగంలో ప్రతిభ చాటుతూ రెండో స్థానం సాధించి సిల్వర్ పతకం పొందాడు.తమ సత్తా చాటిన ఈ అక్కతమ్ముళ్లు ఇప్పుడు ఉత్తరాఖండ్‌లో జరగనున్న నేషనల్ స్థాయి టోర్నమెంట్‌కు ఎంపిక కావడంతో గ్రామం సహా మొత్తం మండలానికి గర్వకారణమయ్యారు. చిన్న వయస్సులోనే ఇంటి పేరు నిలబెట్టిన ఈ పిల్లలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందనలు తెలుపుతున్నారు.క్రీడల పట్ల అంకితభావం, కఠిన శ్రమ, పట్టుదల ఉంటే ఎలాంటి ఉన్నత శిఖరాన్నైనా అందుకోవచ్చు అనే సందేశాన్ని పాడి జాస్మినీ కృష్ణప్రియ మరియు పాడి లోహిత్ కృష్ణ తమ విజయంలోనూ మరొక్కసారి నిరూపించారు. ఈ అక్కతమ్ముళ్ల విజయం ఇతర విద్యార్థులకు నిజమైన ప్రేరణగా నిలుస్తోంది.

## విశాఖ కలెక్టరేట్‌లో రాజ్యాంగ దినోత్సవం







### అధికారుల సామూహిక పఠనం, సమీక్ష

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 26 :**రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం విశాఖపట్నం కలెక్టరేట్ సమావేశ హాలులో రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు కలిసి రాజ్యాంగ పీఠికను సామూహికంగా చదువుతూ ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ భాద్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలనే సంకల్పంతో కార్యక్రమం నిర్వహించబడింది.తర్వాత జరిగిన సమీక్షా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ అంచనాల కమిటీ జిల్లాలోని అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల అమలు, ప్రజాసేవలపై వివిధ శాఖల అధికారుల నుంచి నివేదికలను సేకరించింది. కమిటీ చైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. సభ్యులు పి. సూర్యనా రాయణ రాజు, వరుదు కళ్యాణి, నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి శాసనసభ డిప్యూటీ సెక్రటరీ రాజ్‌కుమార్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్‌తో పాటు రెవెన్యూ, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, ఇతర విభాగాల అధికారులు హాజరయ్యారు.కమిటీ సభ్యులు అభివృద్ధి ప్రణాళికలు, విభాగాల పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు లక్ష్యబద్ధంగా ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఎంపీటీసీ పసుపులేటి నాగమణి ఆధ్వర్యంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 26**:అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం, జీకే వీధి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, స్థానిక ఎంపీటీసీ పసుపులేటి నాగమణి ఆధ్వర్యంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రైతులు లాభదాయకమైన పంటలను పండించి ఆర్థికంగా మరింత ముందుకు సాగాలని సూచించారు.సేద్యానికి అవసరమైన యంత్ర పరికరాలను ప్రభుత్వం రాయితీ ధరలపై అందిస్తున్నట్టు గుర్తుచేస్తూ, ఈ సదుపాయాలను రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో టిడిపి మాజీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్, అగ్రికల్చర్ అసిస్టెంట్ సాగిన కృష్ణారావు, పలువురు రైతులు పాల్గొన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నాయకులు తెలిపారు.



## నవధాన్యాల పద్ధతి రైతుకు ఎంతో మేలు.



**గుమ్మలక్ష్యం పురం నవంబర్ 26,పెన్ పవర్.** మండలంలో రైతన్న మీకోసం ప్రోగ్రాంలో భాగంగా బుధవారం నాడు దిగువమండ,పి ఆమటి గ్రామంలో యూనిట్ ఇంచార్జ్ ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హెచ్ఆర్ శ్రీను.హాజరయ్యారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.రైతులు ప్రకృతి వ్యవసాయంలో భాగంగా తెలుసుకోవాల్సిన సూత్రం ఏమిటంటే పి,యం,డి,ఎస్, 25 రకాల నవధాన్యాలుపద్ధతి 365 రోజులపాటు భూమిలో కప్పబడి ఉంచితే నిరంతరం సాగు ప్రక్రియకు శ్రీకారం చుడుతుందని. దీనివల్ల వ్యవసాయం అధిక దిగుబడులు వచ్చి రైతుకు లాభసాటిగా ఉంటుందని అన్నారు. అంతేకాక నవధాన్యాల వలన పచ్చి మేత పశువులకు మంచి పోషకా విలువలో ఉన్న మేతాని ఆయన అన్నారు. కావున ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఈ పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమానికి వివిఎ శిరీష,మధుబాల,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అర్హత కలిగిన వారందరూ నూతన గృహాల కొరకు జియో ట్యాగింగ్ చేయించుకోవాలి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 26**:అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం పెదవలస పంచాయతీ పరిధిలో గ్రామీణ హౌసింగ్ కోసం కొత్త ఇళ్ల సర్వే ప్రక్రియ ప్రారంభమైంది. పెదవలస టెన్త్‌ల వీధి, పిల్లిగొంది సర్వే ప్రాంతంలో సర్పంచ్ కృష్ణవంశీ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ ద్వారా లబ్ధిదారుల సర్వే కార్యక్రమం కొనసాగింది.సర్వే ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగనున్నందున, పంచాయతీ పరిధిలో అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా హౌసింగ్ సర్వే చేయించుకోవాలని సర్పంచ్ కృష్ణవంశీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్హత కలిగిన వ్యక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సర్పంచ్ కృష్ణవంశీ, వైస్ ఎంపీపీ ఆనంద్, కూటమి నాయకులు పండా నూకరాజు, గిరిబాబు, ఈశ్వరరావు,పిసా ఉపాధ్యక్షులు దొరబాబు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ శృతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడే మండలానికి విచ్చేస్తున్న కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు.



**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 26. పెన్ పవర్.**సంఘటన్ సృజన్ అభియాన్ (ఎస్,ఎస్,ఎస్,ఏ,) కార్యక్రమంలో భాగంగా ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి ఆదేశానుసారం పార్వతిపురం మన్యం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని పునరుజ్జీవింపజేసేందుకు గానూ,ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ)అబ్జర్వర్ మాన్యశ్రీ దేబాసిస్ పట్నాయక్(ఎంఎల్ఏ)న్యూ ఢిల్లీ,ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇన్చార్జిలు జగత శ్రీనివాస్,కామన ప్రభాకర్,వేగి వెంకటేష్ మరియు అరకు పార్లమెంట్ అధ్యక్షులు శతాక బుల్లిబాబు,మన్యం జిల్లాలో గల అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించనున్నట్లు కురుపాం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు తెలిపారు.కాగా,పార్టీ పరిశీలకులు ఆయా నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో మరియు కార్యకర్తలతోనూ చర్చించి,పార్టీ బలోపేతానికి చేపట్టబోయే అంశాలపై దిశానిర్దేశం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఇందులో భాగంగా కురుపాం నియోజకవర్గంలో పర్యటించేందుకుగాను గురువారం గుమ్మలక్ష్మీపురం విచ్చేయుచున్నారన్నారు.కావున నియోజకవర్గంలో గల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు విచ్చేసి కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా.చిన్నారావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కురుపాం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.ఫ్రాన్సిస్,గుమ్మలక్ష్మీపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోలక జయరాం పాల్గొన్నారు.

## .రాజ్యాంగా హక్కులను కాపాడుకోవడం మనందరి బాధ్యత



**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 26 పెన్ పవర్.** మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మండలంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను సందర్భంగా తాసిల్దార్ ఎం.శేఖర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల తో సత్కరించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తిని.1949 నవంబర్ 26 మన రాజ్యాంగ పరిషత్తుల్లో పరిగ్రహించిన దినమని ఈ రాజ్యాంగాన్ని మనందరం కాపాడుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి రెవిన్యూ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## వంచుల పంచాయతీ కోడిసింగి గ్రామంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం!



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 26:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం వంచుల పంచాయతీ కోడిసింగి గ్రామంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. జీకే వీధి టిడిపి మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం ఈ నెల 24వ తేదీ నుండి 29వ తేదీ వరకు కొనసాగనుంది.ఈ సందర్భంగా పొత్తురు కొండలరావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలోని ఐదు పంచసూత్రాలను రైతులకు వివరించారు. శాస్త్రీయ పద్ధతులతో వ్యవసాయం చేయడం ద్వారా పంట దిగుబడులు పెరగడమే కాక, సేంద్రియ ఎరువుల వినియోగంతో ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని చెప్పారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడం ద్వారా మేలైన ఆరోగ్యం, మెరుగైన నిరోధక శక్తి లభిస్తుందని తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీను ఉపయోగించడం వల్ల తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించవచ్చని రైతులను ప్రోత్సహించారు. ప్రస్తుతం గత 40 ఏళ్లలో పాత పంటల విత్తనాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో, సిరిధాన్యాలు, రాగులు, చామలు, కొర్రలు, జొన్నలు, మై చామలు, మండే చామలు వంటి సంప్రదాయ ధాన్యాల విత్తనాలను ప్రభుత్వం అందిస్తే, పూర్వ వ్యవసాయ వైభవం తిరిగి వస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.నీటి భద్రత కోసం చెక్‌డ్యాంలు, కాలువల్లో సిమెంట్ అడ్డుకట్టలు, వ్యవసాయ బోర్ల ఏర్పాటు వంటి అవసరాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రాసెసింగ్ యూనిట్లు, అగ్రిటెక్ పరికరాలు, వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ వంటి పథకాలను రైతులకు విస్తృతంగా అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ముర్ల భూపతి, గెమ్మెలి సత్యనారాయణ, అగ్రికల్చర్ అసిస్టెంట్ రినా, మఠ్రి అప్పారావు, మఠ్రి రాంబాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.రైతు సాధికార సంస్థ డివిజన్ ఎంటి వెంకట్, యూనిట్ ఇంచార్జ్ సత్యనారాయణ ఐసిఆర్పిఎస్ రాజబాబు,భాగ్యలక్ష్మి ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. రైతుల సంక్షేమమే తమ లక్ష్యమని నాయకులు తెలిపారు.

## రెవిన్యూ సదస్సు, గ్రామం సభలలో వచ్చిన ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజా**




**పాడేరు, పెన్ పవర్,నవంబరు. 26:**గ్రామ సభలో, రెవెన్యూ సదస్సులలో వచ్చిన ఫిర్యాదులు తక్షణమే పరిష్కరించాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజా, సహాయ కలెక్టర్ సాహిత్ తో కలిసి బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ కి సంబంధించిన రెవిన్యూ సమస్యలపై మండల తహసీల్దార్స్, డిప్యూటీ తహసీల్దార్స్, రెవిన్యూ ఇన్స్పెక్టర్స్ తో సమావేశం నిర్వహించారు.

ఆయా మండలాలలో జరిగిన గ్రామం సభలు, రెవిన్యూ సదస్సు లలో వచ్చిన భూ సమస్యలు,రీ సర్వే, కుల ధ్రువ సర్టిఫికెట్లు జారీ, కుటుంబ, ఇతర సమస్యల పై వచ్చిన ఫిర్యాదులను పిటిషన్ దారునితో మాట్లాడి సమస్యను వివరించి పరిష్కరించాలి. తాహిసీల్దార్ పరిధిలో కాలేజీ, స్కూల్ పిల్లలకు సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రాలు, పంచనామా సర్టిఫికెట్స్ ఏ ఇతర సర్టిఫికెట్స్ పెండింగ్ లేకుండా సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. తమ పరిధిలో పరిష్కారము కాని ఫిర్యాదుదారుని సమస్యలు జాయింట్ కలెక్టర్, ఆర్డిఓలకు తెలియజేసి పరిష్కరించి సమస్య వెబ్సైట్ పోర్టర్ లో నమోదైన సంఖ్య లేకుండా చూడాలన్నారు. పి జి ఆర్ ఎస్ గ్రీవెన్స్ పోర్టర్ లో పిటిషన్లు పునరావృతం జరగకుండా వచ్చిన పిటిషన్స్ ను చదివి అవగాహన తెచ్చుకుని పిటిషన్ దారానికి పరిష్కారం చూపాలన్నారు.

ఈ సమావేశం లో రెవెన్యూ డివిజనల్ అధికారి వివిఎస్ లోకేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి అంబేద్కర్ రెవిన్యూ సిబ్బంది పాల్గున్నారు.

## గూడెం కొత్త వీధి కేజీబీవీ పాఠశాలలో 76వ రాజ్యాంగ దినోత్సవం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 26:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేరాలలోని కేజీబీవీ పాఠశాలలో 76వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి. నాగలక్ష్మి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాతలకు ఘన నివాళులు అర్పించి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. ప్రిన్సిపాల్ నాగలక్ష్మి మాట్లాడుతూ పౌరులందరూ రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలు, హక్కులు, విధులను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉన్నట్టు వివరించారు. అలాగే, భారత ప్రజాస్వామ్య మూల స్తంభమైన రాజ్యాంగ స్ఫూర్తిని, దాని మౌలిక విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. దేశ సమైక్యతకు రాజ్యాంగం ఎంత కీలకమో కూడా వివరించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. విజయ కుమారి, టీ. జ్యోతి, ఎస్. పెద్దమ్మి, టీ. పద్మావతి, సిబ్బంది కె. అరుణ, జి. పావని, బి. అనిత, పిఈటి వి. ఝాన్సీ రాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కలసి రాజ్యాంగ స్ఫూర్తిని స్మరించుకున్నారు మరియు ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంచారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి ఆర్ అంబేద్కర్ కి ఘననివాళులు**

**జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీపూజా**




**పాడేరు, పెన్ పవర్,నవంబరు 26 :** భారత రాజ్యాంగ దినోత్సవం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఘనంగా జరిగింది.

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి ఆర్ అంబేద్కర్ కి జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి,జిల్లా రెవెన్యూ అధికారి, తాహిసీల్దార్స్, డిప్యూటీ తహసీల్దార్స్, రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ ఇతర జిల్లా అధికారులు, వివిధ కార్యాలయ సిబ్బంది తో కలసి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి నివాళులర్పించిన ఇంచార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో కార్యాలయ సిబ్బంది, అధికారులందరితో ప్రతిజ్ఞ నిర్వహించారు. భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధనలలో స్వేచ్ఛను, అంతస్తు (హోదా)లోను, అవకాశములోను సమానత్వమును చేకూర్చుటకు మరియు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాతి ఐక్యతను మరియు అఖండతను తప్పక సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుటకు సత్యనిష్టాపూర్వకముగా తీర్మానించుకొని 26 నవంబరు 1949న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించు కుంటున్నామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ కే సాహిత్, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్,, డివిజనల్ రెవెన్యూ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు, కలెక్టరేట్ ఏఓ, కలెక్టరేట్ వివిధ విభాగల సిబ్బంది,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరగాలి : పి. ఆదినారాయణ





* బాధితులతో గోపాలపట్నం, లక్ష్మీనగర్‌లో సమావేశం

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 26 :** జీవీఎంసీ 91 వ వార్డు, గోపాలపట్నం, లక్ష్మీనగర్ ప్రాంతంలో అగ్రిగోల్డ్ బాధితులు సమావేశమై తమ సమస్యలపై చర్చించారు. ఈ సమావేశానికి ప్రధాన అతిథిగా హాజరైన ఉత్తరాంధ్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘం అధ్యక్షుడు పి. ఆదినారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు మాత్రం మారకపోవడం దురదృష్టకరమన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని నాయకులు ఎన్నికల సమయంలో మాటలు ఇచ్చినా, అధికారంలోకి వచ్చిన తర్వాత వెనక్కి తగ్గడం అలవాటుగా మారిపోయింది. దశాబ్దాలుగా ప్రజలు పోగుపెట్టిన కష్టార్జిత సొమ్ము తిరిగి వస్తుందని ఆశ చూపించి, తర్వాత మర్చిపోవడం నిరంతరం జరుగుతోందని విమర్శించారు. గత ప్రభుత్వంలో రూ.10 వేలు లోపు ఉన్న బాండ్‌లను తీసుకుని డబ్బులు చెల్లిస్తామని చెప్పినా, ఆ కార్యక్రమం సగం సగం మాత్రమే జరిగిందని, దీనివల్ల బాధితులు మరింత ఇబ్బందుల్లోకి వెళ్లారని చెప్పారు. కోట్లాది రూపాయల పెట్టుబడులు పెట్టిన ప్రజలు ఇంకా న్యాయం కోసం ఎదురుచూస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.

**కలెక్టర్‌కు ఫిర్యాదు పెట్టేందుకు పిలుపు..**

బాధితుల సమస్యను విశాఖపట్నం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు వచ్చే సోమవారం పిజిఆర్ఎస్ ఫిర్యాదు సమర్పిస్తానని ఆదినారాయణ ప్రకటించారు. అగ్రిగోల్డ్ బాధితులందరూ తమ బాండ్ పేపర్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ తీసుకుని కలెక్టర్ కార్యాలయానికి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బాధితుల సమస్య పరిష్కరించేవరకు తమ ప్రయత్నాలు కొనసాగుతాయని అన్నారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘం అధ్యక్షుడు పి. ఆదినారాయణ, ఎమ్మార్పీఎస్ మహిళా అధ్యక్షురాలు సుహాసిని, చెంగల చిన్నారావు, గంపల అప్పారావు, ముతపాక శివ, సురగాల ప్రసాద్, ఎస్. కే. సుభాన్, వి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పైడితల్లమ్మ ఆలయంలో ఘనంగా షష్టి శోభాయాత్ర వేడుకలు





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 26 :** గోపాలపట్నం, ప్రశాంతనగర్ శ్రీ పైడితల్లమ్మ అమ్మవారు ఆలయ ప్రాంగణంలో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివారి షష్టి సందర్భంగా మంగళవారం నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవం భక్తుల సందడి మధ్య అందంగా, భక్తిశ్రద్ధలతో ముగిసింది. కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు శంఖనాదాలు, మంగళవాయిద్యాలతో అలరించగా, స్వామి వారి కళ్యాణోత్సవాన్ని దర్శించేందుకు అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. అర్చకులు వైదిక మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించగా, భక్తులు నిండైన భక్తి భావంతో పాల్గొన్నారు.

తదనంతరం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో ఎమ్మెల్యే గణబాబు స్వయంగా పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సేవలో పాల్గొన్న వాలంటీర్లను ఆయన అభినందించారు. భక్తులకు అన్నప్రసాదం సరళంగా, శుభ్రంగా అందించిన తీరు ప్రశంసలు అందుకుంది. సాయంత్రం స్వామివారి ఊరేగింపు వైభవంగా నిర్వహించబడింది. స్వామివారి రథాన్ని వీక్షించేందుకు స్థానికులు, భక్తులు రోడ్ల వెంట భారీ సంఖ్యలో నిలబడి దివ్య దర్శనం పొందారు. ఊరేగింపులో ధ్వజాలు, భజన బృందాలు, సంప్రదాయ కళారూపాలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనేత మౌర్యసింహా, కూటమి నేతలు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, స్థానికులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సమస్త కార్యక్రమాలు భక్తజనాల ఉత్సాహం, విశ్వాసంతో సందడిగా సాగాయి.

# సింహాచల దేవస్థానంలో ఘనంగా 'టెన్సిల్ మెంబ్రేన్ షెల్టర్' ప్రారంభం







**సింహాచలం, పెన్ పవర్, నవంబర్ 26** :ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మించిన అత్యాధునిక టెన్సిల్ మెంబ్రేన్ షెల్టర్ను ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భీమిలి శాసనసభ్యులు, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్ పిసిని వరాహనరసింహంలతో కలిసి షెల్టర్‌ను లాంఛనంగా ప్రారంభించారు.

**ఉత్తర రాజగోపురం ఎదుట భారీ నిర్మాణం..**

దేవస్థానం ఉత్తర వైపున, శ్రీ స్వామివారి ఉత్తర రాజగోపురం ఎదుట భారీ స్థాయిలో ఈ నిర్మాణం చేపట్టబడింది. భారీ ఎండ, వర్షకాలంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఉండాలని లక్ష్యంగా రూపొందించిన ఈ టెన్సిల్ మెంబ్రేన్ షెల్టర్ మొత్తం స్థలం మీద ఆకర్షణీయంగా దర్శనమిస్తోంది. ఈ నిర్మాణానికి కావాల్సిన నిధులు విజయవాడకు చెందిన డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీ బాయి దాతృత్వంగా సమకూర్చడం విశేషం.

**దేవస్థానం అధికారుల పర్యవేక్షణలో కార్యక్రమం..**

ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత ఆదేశాల మేరకు ఈ ప్రారంభోత్సవం విజయవంతంగా జరుగింది. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా, సహాయ కార్యనిర్వాహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామరాజు (హరి) ముఖ్య అతిథులను ఆహ్వానించి కార్యక్రమాన్ని సమన్వయపరిచారు.

ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రామకృష్ణ మరియు రమణ కూడా పాల్గొన్నారు.

**దైవదర్శనం అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..**

నూతన షెల్టర్ ప్రారంభం అనంతరం ముఖ్య అతిథులు ఆలయంలో స్వామివారి దర్శనం చేసి, తర్వాత లోవతోట ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. నెల్కో సంస్థ సీఎస్ఆర్ నిధుల ద్వారా రూ.98 లక్షల వ్యయంతో ఒక పెద్ద షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. దేవస్థానం నిధుల ద్వారా సుమారు రూ.60 లక్షలతో మరొక షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన. తొలి పావంచ వద్ద కలకత్తా దాత నుంచి రూ.45 లక్షలతో నిర్మించబడే షెడ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన. ఈ మూడు పనులు రెండు నెలల్లోపే పూర్తి చేయనున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరి రామరాజు తెలిపారు.

**భక్తులకు మెరుగైన సదుపాయాల కల్పనదిశగా మరో ముందడుగు..**

దేవస్థానంలో కొత్తగా ఏర్పాటైన టెన్సిల్ మెంబ్రేన్ షెల్టర్‌తో పాటు ప్రారంభించిన పలు నిర్మాణ పనులు భక్తులకు మరింత అనుకూలమైన వాతావరణాన్ని, సౌకర్యవంతమైన సేవలను అందించడంపై దేవస్థానం తీసుకున్న కట్టుబాటును స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

# మనిషిని మనిషిగా గుర్తించేదే భారత రాజ్యాంగం.

## బాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ భీమ్ సుందర్





**పాడేరు, పెన్ పవర్,నవంబర్ 26:**76 వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు నందు ఏర్పాటుచేసిన సెమినార్ లో మామ్ సేఫ్ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాలపై విశ్లేషించడం జరిగింది.

ఆయన మాట్లాడుతూ వందల ఏళ్లుగా కొనసాగిన సామాజిక ఉద్యమ ఫలితంగా భారత రాజ్యాంగం అమల్లోకి రావడం , రాజ్యాంగం ద్వారా భారత పౌరులకు ప్రాథమిక మానవీయ హక్కులు వచ్చిందని, అందువల్ల దేశ ప్రజలందరూ ఈ రోజున పండుగలా జరపాలని, రాజ్యాంగం పై విస్తృత ప్రచారం , అవగాహన కలిగించే వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని , ప్రజలే రాజ్యాంగ ప్రచారకులుగా తయారవ్వాలి అని ఈ బాధ్యత రాజ్యాంగవాదులందరిపై ఉందని తెలియజేశారు. నేటి యువత రాజ్యాంగ నిరాక్ష్యరాస్యత ను అధికమించాల్సిన అవసరం ఉందని, సామాజిక స్పృహతో ఉండాలని , రాజ్యాంగ వ్యతిరేక శక్తుల కుట్రలపై అవగాహనతో చైతన్య ప్రతీకలుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్... , పొలిటికల్ సైన్స్ హెచ్ ఓ డి డా. రమేష్ , సి పి ఎం నాయకులు అప్పలనర్స , ఎనిమల్ హస్బెండరీ అధికారి... , బ్యాంసెఫ్ నాయకురాలు మేనక , మూలనివాసి సంఘ్ సభ్యులు వై కుమార్ , సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాడేరు నియోజకవర్గం ఇరుడాపల్లి పంచాయతీ రాయిగెడ్డ గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం



* అగ్రికల్చర్ ఎడిషనల్ డైరెక్టర్
* బి. ప్రభాకర్ ఆధ్వర్యంలో

**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 26:**పాడేరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి శ్రీమతి గిడ్డి ఈశ్వరి గారి ఆదేశాల మేరకు అగ్రికల్చర్ ఎడిషనల్ డైరెక్టర్ బి .ప్రభాకర్ ఆధ్వర్యంలో రైతులు సంక్షేమమే జేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచ సూత్ర ప్రణాళిక భాగంగా అన్నదాత సుఖీభవ రెండవ విడత పెట్టుబడి సొమ్ము రైతుల ఖాతాలో నేరుగా జమ చేయడం జరిగింది .రైతులు మారుతున్న ఆధునిక పద్ధతిలో పంట మార్పిడి చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని ప్రకృతి వ్యవసాయం సేంద్రియ పద్ధతిలో వ్యవసాయము చేసుకొవలని అలాగే రసాయన ఎరువులు అధికంగా వాడటం వలన భూమి సారవంతం పోతుందని మనుషులకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతుందని సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసుకోవడం వలన అధిక దిగుబడులు రాబట్టి ఆర్థిక పురోగతి సాధించాలని వ్యవసాయ అధికారులు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి పాడేరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పి ఎ సిఎస్ చైర్మన్ డప్పొడి .వెంకటరమణ పాడేరు మండల మాజీ ఎంపీపీ బొర్రా. విజయ రాణి ,పాడేరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేగం .కొండబాబు, లగిసపల్లి సర్పంచ్ లకే .పార్వతమ్మ ,అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డిప్పల .కుమారి ,పదవ కో క్లస్టర్ కూడా .రాజేష్ ,ఇరరాడపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కించే .వెంకటేశ్వర్లు, ఏవో లకే రవీంద్ర బాబు పాత్రుడు ఏ ఈ ఓ మట్టం సూర్యనారాయణ నాయుడు వి హెచ్ ఎ కూడా. గణపతి ,ఐ సి ఆర్ పి సి ఎన్ ఎఫ్ మాతే .ఈశ్వరమ్మ ,రైతులు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

* అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన జిల్లా ఎస్పీ సిబ్బంది
* జిల్లా పోలీస్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా





**అనకాపల్లి, పెన్ పవర్, నవంబర్ 26 :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి ఎస్పీ పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం సిబ్బందితో కలిసి రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల నిలబెట్టింపు కోసం ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగంపై తుది సంతకాలు జరిగిన రోజు మన చరిత్రలో అత్యంత కీలకమైనది. రాజ్యాంగం 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చి ప్రజలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించడానికి మార్గదర్శిగా నిలిచింది. ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించడం, దాని విలువలను కాపాడుకోవడం అత్యంత బాధ్యతని తెలిపారు. అలాగే ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా రాజ్యాంగ భావాల ప్రాముఖ్యతపై సమాజంలో అవగాహన పెంపొందుతుంది. రాజ్యాంగంలో ప్రతిపాదించిన విలువలు ప్రతి ఒక్కరి ప్రవర్తనలో నిత్యజీవితంలో ప్రతిబింబించాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం. దేవ ప్రసాద్, ఎల్. మోహన్ రావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, మల్లికార్జున రావు, ఎస్సైలైన ప్రసాద్, శిరీష, అంజి బాబు, ఇతర అధికారులు, ఆఫీస్ సూపరింటెంట్లు ప్రతాప శేషయ్య, గిరి, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం రాజ్యాంగ విలువల పట్ల మరింత చైతన్యం, గౌరవభావాన్ని పెంపొందించింది.

## అన్నదాత సుఖీభవ రెండో విడత జమ - రైతులతో పొలాలలో పర్యటించిన మాజీ మంత్రి, గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 26:**
అరకు పార్లమెంట్ పరిధిలో మాజీ మంత్రి, గిరిజన సహకార సంస్థ చైర్మన్ విస్తృతంగా పర్యటించారు. అనంతగిరి మండలం ఎగువశోభ పంచాయతీ బీసుపురం గ్రామంలో మండల అధ్యక్షులు సుబ్బారావు ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి రైతుల సమస్యలు, సూచనలను నేరుగా తెలుసుకున్నారు.
పర్యటనలో భాగంగా గ్రామంలోని పలు పొలాలను సందర్శించి పంట పరిస్థితులను పరిశీలించారు. రైతులు సాగు ఖర్చుల పెరుగుదల, వర్షాభావం, ఎరువుల కొరత, నీటి సమస్యలు వంటి అంశాలను వివరించారు.
ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ
"రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుతున్నాయి. అన్నదాత సుఖీభవ రెండో విడత డబ్బులు రైతుల ఖాతాలలో జమ అవుతున్నాయి. ప్రతి అర్హుడికి సకాలంలో లబ్ధి అందేలా చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.
వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. పంట బీమా, నాణ్యమైన విత్తనాలు, సకాలంలో ఎరువుల అందుబాటు, సాగునీటి వనరుల అభివృద్ధి, పంటలకు ఎం.ఎస్.పి హామీ, రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్ పి ఓ) బలోపేతం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.
గ్రామంలో రహదారులు, సాగునీటి సౌకర్యాలు, కోత యంత్రాల అందుబాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక నాయకులతో ప్రత్యేకంగా చర్చించారు.
కార్యక్రమానికి హాజరైన రైతులు తమ సమస్యలను ప్రభుత్వం వరకు నేరుగా చేరవేసే అవకాశం కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. త్వరలోనే మరిన్ని రైతు అనుకూల చర్యలు చేపట్టి మీ అభివృద్ధికి సీఎం గారు అండగా నిలుస్తారని మాజీ మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి నరేంద్ర మాజీ మండల అధ్యక్షులు బుజ్జి బాబు మాజీ ప్రధాన ఆనందరావు స్టేట్ లేబర్ బోర్డు డైరెక్టర్ జోగులు మాజీ క్లస్టర్ ఇంచార్జిలు నిర్మల రమేష్ మాజీ యూనిట్ ఇంచార్జెస్ లక్ష్మణరావు సుందరరావు దేముడు డేవిడ్ హరి గ్రామ అధ్యక్షుడు శ్యామ్ మాజీ సర్పంచ్ పూర్ణ మాజీ ఎంపీటీసీ కొండమ్మ గణేష్ కామేష్ అప్పలరాజు జనసేన మండల అధ్యక్షులు మురళి అగ్రికల్చర్ అధికారులు సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

## కొండపల్లి పాడు పాఠశాలలో ఉపాధ్యాయుని నియమించాలి -ఎంపీపీ బోయిన కుమారి డిమాండ్




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,నవంబర్26:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం మొండిగడ్డ పంచాయతీలోని కొండపల్లి పాడు గ్రామంలో ఎంపీపీ బోయిన కుమారి పర్యటించారు. ఎంపీపీ పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో ఉపాధ్యాయుడు లేకపోవటంతో పిల్లలు ఎవరు స్కూల్ కి రాకపోవడంతో పాఠశాల బోసిపోయింది. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు నెల రోజుల క్రితం పదవి విరమణ పొందారు. అప్పటినుంచి ఈ పాఠశాలకు ఉపాధ్యాయుడు లేకపోవటంతో విద్యార్థుల చదువులు మధ్యలోనే నిలిచిపోయాయి. ఇక్కడ భాషా వాలంటరీ ఉన్నప్పటికీ వారికి ప్రభుత్వం నుండి గౌరవ వేతనం రాకపోవటంతో వారు కూడా పాఠశాలకు రావటం మానేశారు. కావున ఉన్నతాధికారులు ప్రభుత్వం స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ పాఠశాలలో ఉపాధ్యాయుని నియమించాలని ఎంపీపీ బోయిన కుమారి డిమాండ్ చేశారు. ఆమెతోపాటు పాఠశాలను పరిశీలించిన వారిలో వెల్పర్ అసిస్టెంట్, మహిళా పోలీసు పాల్గొన్నారు.

## కొండపల్లి, మోండికోట గ్రామాల్లో సీసీ రోడ్ల పనులు ప్రారంభం




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 26:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం మొండిగెడ్డ పంచాయతీ పరిధిలోని కొండపల్లి గ్రామంలో 100 మీటర్ల సీసీ రోడ్ మరియు మోండికోట గ్రామంలో 40 మీటర్ల సీసీ రోడ్ పనులను ఎంపీపీ బోయిన కుమారి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ నిధుల ద్వారా నిర్వహించగా,ఎంపీపీ బోయిన కుమారి మరియు సర్పంచ్ ప్రియాంక కొబ్బరి కాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ వంతల రాజారావు, వైసీపీ పంచాయితీ అధ్యక్షులు గబులంగి సతీష్ కుమార్, గబులంగి సత్తిబాబు, బోయిన వెంకటరావు, కూటమి నాయకులు అడపా సత్తిబాబు, కామరాజు, లింగమూర్తి, లక్ష్మణరావు, బోయిన రామారావు, కొండపల్లి గ్రామస్థులు చిరంజీవి, లింగేశ్వర్రావు, లక్సమణారావు, అలాగే సచివాలయ సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీస్, వెటర్నరీ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# సింహాచలం దేవస్థానం అభివృద్ధిపై ఏపీఎల్ఏ అంచనా కమిటీ సమీక్ష





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 26 :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ అంచనాల కమిటీ (పియుసి) ఆధ్వర్యంలో శ్రీవరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, సింహాచలంలో అభివృద్ధి పనులు మరియు ఆర్థిక అంచనాలపై సమీక్షా సమావేశం బుధవారం జరిగింది. కమిటీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వి.జోగేశ్వరరావు అధ్యక్షతన ఈ సమీక్ష జరిగింది. కమిటీలో సభ్యులైన జయకృష్ణ నిమ్మక, మద్దిపాటి వెంకట రాజు, డా.వి.వి.సూర్యనారాయణరాజు పెనుమత్స, ఏలూరి సాంబశివరావు పాల్గొని ఆలయ పరిపాలన, అభివృద్ధి పనులు, భక్తులకు అందిస్తున్న సేవలను సమీక్షించారు.
కమిటీ సభ్యులు ముందుగా ఆలయ ప్రాంగణాన్ని సందర్శించి, భక్తులకు అందిస్తున్న వసతులు, శానిటేషన్, క్యూలైన్ సిస్టమ్, పార్కింగ్, లాడ్జీలు వంటి సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. తదుపరి దేవస్థానం సమావేశ మందిరంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత, అడ్మినిస్ట్రేటివ్ సహాయ కార్యనిర్వహణ అధికారి వాడ్రేవు రమణమూర్తి, ఆలయ సహాయ కార్యనిర్వహణ అధికారి కె. తిరుమలేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, రమణ, రాంబాబు ఎలక్ట్రికల్ ఏఈ తాతాజీ, బంగార్రాజు, ఏఈ (సివిల్) రవిరాజు, తిరుపతి రావు, లోకేష్ పర్యవేక్షణ అధికారులు కె.వి.వి. సత్యనారాయణమూర్తి, బి. సత్య శ్రీనివాస్తో పాటు భీమిలి ఆర్డీఓ, చిన్నగదిలి ఎంఆర్ఓ తదితరులు పాల్గొన్నారు.
అంచనాలు, అభివృద్ధి పనులపై సమీక్ష, కమిటీ 2019 -20, 2020-21, 2021- 22 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన దేవస్థానం ఆదాయం, ఖర్చుల అంచనాలు, వ్యయ వినియోగ వివరాలు, ప్రస్తుత అభివృద్ధి పనుల పురోగతి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు తీసుకున్న చర్యలుపైన అంశాలను పూర్తిగా సమీక్షించింది.
**కమిటీ ఆదేశాలు..**
దేవస్థానం అభివృద్ధి, పారదర్శక ఆర్థిక నిర్వహణ, యాత్రికులకు సేవల మెరుగుదలకు సంబంధించి కమిటీ ఇచ్చిన సూచనలు, ఆదేశాలను వెంటనే అమలు చేయాలని గౌరవ ఛైర్మన్ వి.జోగేశ్వరరావు దేవస్థానం అధికారులకు ఆదేశించారు.



## కాఫీ రైతుల కోసం (జి సి సి)కీలక నిర్ణయం - అనంతగిరి తోటల్లో పర్యటించిన గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**2025-26 కాఫీ కొనుగోలు ధరలు ప్రకటించి, దళారులను నమ్మొద్దని రైతులకు సూచనలు**



**పాడేరు, పెన్ పవర్ , నవంబర్ 26:**
అనంతగిరి / అల్లూరి సీతారామ రాజు జిల్లా
గిరిజన రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న కూటమి ప్రభుత్వం మరో ముఖ్య నిర్ణయం ప్రకటించింది. గిరిజన సహకార సంస్థ (జి సి సి) 2025-26 కాఫీ సీజన్‌కు సంబంధించిన కొనుగోలు ధరలను అధికారికంగా విడుదల చేసింది. ఈ సందర్భంగా (జి సి సి) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అనంతగిరి మండలంలోని కాఫీ తోటలను సందర్శించి, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు.
**పర్యటనలో చైర్మన్ మాట్లాడుతూ**
"సీఎం నారా చంద్రబాబు నాయుడు విజన్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రైతు పక్షపాతం, మంత్రి నారా లోకేష్ ఆధునిక పరిపాలనా విధానం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి కట్టుబాటుఈ నాలుగు బలమైన స్తంభాల కారణంగా గిరిజనాభివృద్ధి వేగవంతమైంది" అన్నారు.
అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజన రైతుల ఆర్థిక స్థిరత్వం కోసం కాఫీ కొనుగోలు ధరలను పారదర్శకంగా నిర్ణయించినట్లు తెలిపారు.
2025-26 జి సి సి కాఫీ కొనుగోలు ధరలు:
అరబికా పార్చిమెంట్ -450/- కిలో
అరబికా చెర్రీ -270/- కిలో
రోబస్టా చెర్రీ -170/- కిలో
ఈ ధరలు గిరిజన కుటుంబాలకు పెద్ద ఊరటని, మధ్యవర్తుల దోపిడీని పూర్తిగా అరికట్టడమే లక్ష్యమని తెలిపారు.
అనంతగిరి కాఫీ తోటల్లో ప్రత్యక్ష పర్యటన
కిడారి శ్రావణ్ కుమార్ తోటల్లో పర్యటిస్తూ కాఫీ పంట ధరలు పెరిగిన నేపథ్యాన్ని రైతులకు వివరించారు.
రైతులు తక్కువ ధరకే కొనుగోలు చేయడానికి ప్రయత్నించే దళారులపై నమ్మకం పెట్టుకుని మోసపోవద్దని స్పష్టంగా సూచించారు.
"రైతు జి సి సి కేంద్రాలకు నేరుగా వస్తేనే గరిష్ట లాభం. ప్రభుత్వం రైతు పక్షాన నిలుస్తోంది" అనిపించారు.
గిరిజన ప్రాంతాలపై కూటమి ప్రభుత్వ దృష్టి
మధ్యవర్తుల జోక్యాన్ని తగ్గించడం, సరైన ధరకు పంట కొనుగోలు, స్థిరత్వం కల్పించడం గిరిజన రైతు ఆదాయం పెంపు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన ఈ చర్యలు ప్రభుత్వ గిరిజనాభివృద్ధిపై నిజమైన కట్టుబాటుకు నిదర్శనమని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు సుబ్బారావు ప్రధాన కార్యదర్శి నరేంద్ర మాజీ మండల అధ్యక్షులు బుజ్జి బాబు, మాజీ ప్రధాన ఆనందరావు ,స్టేట్ లేబర్ బోర్డు డైరెక్టర్ జోగులు ,మాజీ క్లస్టర్ ఇంచార్జిలు నిర్మల రమేష్ మాజీ యూనిట్ ఇంచార్జెస్ లక్ష్మణరావు,సుందరరావు, దేముడు ,డేవిడ్ ,హరి ,గ్రామ అధ్యక్షుడు శ్యామ్ ,మాజీ సర్పంచ్ పూర్ణ ,మాజీ ఎంపీటీసీ కొండమ్మ ,గణేష్, కామేష్ ,రంజిత్ ,అప్పలరాజు ,
జనసేన మండల అధ్యక్షులు మురళి ,అగ్రికల్చర్ అధికారులు సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయ్ దొర సెయింట్ జోసెఫ్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజీ వార్షికోత్సవం






**గాజువాక :పెన్ పవర్ ,నవంబర్ 26** ఉదయ్ దొర సెయింట్ జోసెఫ్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ లో ఫేర్వెల్ వేడుకలు ఒక ప్రైవేట్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యుడు తైనాల విజయ్ కుమార్ పాలుగొన్నరు . జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు . అనంతరం మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం ఈ నర్సింగ్ కాలేజీకి అతిథిగా వచ్చానని మరియు ఇప్పుడు వచ్చానని ఆనందం వ్యక్తం చేశారు. నర్సింగ్ ప్రొఫెషన్ డాక్టర్స్ ప్రొఫెషన్ కి ఏమాత్రం తీసుపోదని డాక్టర్స్ కన్నా ఎక్కువ బాధ్యత ఉంటుందని అన్నారు. కాలేజ్ కరస్పాండెంట్ రెడ్డి సునీత మాట్లాడుతూ 37 సంవత్సరాల నుంచి నర్సింగ్ కాలేజ్ రన్ చేస్తున్నామని ఉదయ్ దొర సెయింట్ జోసెఫ్ లో చదివిన పిల్లలందరూ బాగా సెటిల్ అయ్యారని నర్సింగ్ ప్రొఫెషన్ కి మంచి భవిష్యత్తు ఉంటుందని స్టూడెంట్స్ అందరూ కూడా పేషెంట్స్ తో ఆప్యాయంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ఎన్.అనిత, శ్రీకాంత్, సిరట్ల వాసు, టీచింగ్ స్టాఫ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొని స్టూడెంట్స్ ఆటపాటలను తిలకించారు.

# ఉక్కు నగరం శ్రిష్టి వరల్డ్ స్కూల్ లో భారత్ రాజ్యాంగ దినోత్సవం







**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,నవంబర్ 26 :** విశాఖ ఉక్కు నగరం శ్రిష్టి వరల్డ్ స్కూల్‌లో భారత రాజ్యాంగ దినోత్సవం ను సందర్భం గా జాతీయ భావనతో, దేశభక్తి మరియు ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. దేశ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజుని గుర్తుచేసుకుంటూ ఈ కార్యక్రమం ప్రారంభించారు .
కార్యక్రమం భాగంగా ప్రవే శిక ను ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సమూహంగా చదివి, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ మూల్యాలను కాపాడతామని ప్రతిజ్ఞ చేశారు. ప్రతి పౌరుడి హక్కులు, బాధ్యతల పట్ల అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించిందన్నారు .
దేశ రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేడ్కర్ సేవలను స్మరించుకుంటూ, పాఠశాల యాజమాన్యం విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యాన్ని అభినందించింది.
చివరగా, దేశానికి బాధ్యతాయుతమైన, విలువలు తో కూడిన ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని ఇచ్చి కార్యక్రమాన్ని ముగించారు.

# రింతాడా జిటిడబ్ల్యూహెచ్ బాలికల పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు






**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 26:**అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలంలోని రింతాడ జిటిడబ్ల్యూహెచ్ బాలికల పాఠశాలలో 76వ రాజ్యాంగ దినోత్సవం మరియు సాంఘిక శాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు కె. సుమిత్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించి, రాజ్యాంగం యొక్క విశిష్టతను, దాని ప్రాథమిక సూత్రాలు, హక్కులు, బాధ్యతలను విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎలా మౌలికమైనదో, దేశ సమైక్యత, హక్కులు మరియు విధుల పరస్పర సమన్వయాన్ని కలిగించే ముఖ్యమైన మూలస్థంభమని గురించిన అవగాహన ఇచ్చారు. అదే విధంగా, సాంఘిక శాస్త్ర దినోత్సవం సందర్భంగా సాంఘిక శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయులు చల్లంగి సన్యాసిరావు,కె. సుమిత్ర, ఎస్. సరోజినీలను ఘనంగా సన్మానించారు. సాంఘిక శాస్త్రం మన సమాజంలోని వివిధ సమస్యలను అర్థం చేసుకోవడం, సమాజం వృద్ధికి బాధ్యతాయుతంగా కృషి చేయడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుమిత్ర, చల్లంగి సన్యాసిరావు,కె.సరోజినీ, టి.పాపయమ్మ,ఎం.నాగమణి, బి.వరలక్ష్మి,కె.గంగాభవాని, రామలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు రాజ్యాంగం, సాంఘిక శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను గాఢంగా అర్థం చేసుకోవడం, పౌర విధులు, సామాజిక బాధ్యతలపై అవగాహన పెంపొందించడం జరిగింది.



# మత్స్యగెడ్డలో బోట్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను

- జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యలు తీసుకువెళ్లి పరిష్కరిస్తాం.
- మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కె ధర్మారావు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 26.**మండలంలో గల సుజనకోట పంచాయతీ కుమ్మరిపుట్టు గ్రామంలో బుధవారం మండల అభివృద్ధి అధికారి కే ధర్మారావు పర్యటించి గ్రామంలో నెలకొన్న సమస్యలు, మత్స్య గెడ్డ దాటేందుకు బోట్ల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. గ్రామంలో పర్యటించిన ఎంపీడీవోకు గ్రామ మహిళలు ఘనంగా స్వాగతం పలికి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. తదనంతరం ఎంపీడీవో గ్రామ ప్రజల యొక్క జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కుండలు తయారు చేస్తున వారి జీవన విధానంపై ఆరా తీశారు. ప్రధానంగా ముంచింగిపుట్టు మండల కేంద్రంలో రావాలంటే కుమ్మరిపుట్టు నుండి అతి కష్టం మీద ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని మత్స్య గెడ్డ దాటీ రావలసిన పరిస్థితి అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రభుత్వం మంజూరు చేసిన బోట్లు పాతబడి మరమ్మత్తులకు గురి అయినట్లుగా గుర్తించామని, ఈ విషయమై అల్లూరి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి కొత్త బోట్లను మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జి సూర్య నారాయణ, జాతీయ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వెంగడ జగన్, వెంగడ చంద్ర శేఖర్ కిల్లో అర్జున్, కిల్లో దున్ను, కిల్లో కృష్ణ, సుంక్రి బలరాం, గొల్లూరి గురుమూర్తి, కిల్లో కితాంబరం, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# విశాఖ శ్రీ శారదా పీఠంలో సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలు

## భక్తులను ఆకట్టుకున్న సాయంత్రం కల్యాణోత్సవం







**పెందుర్తి, పెన్ పవర్, నవంబర్ 26 :** విశాఖలోని శ్రీ శారదా పీఠంలో సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఎంతో ఘనంగా నిర్వహించబడ్డాయి. పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారి, ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారి ఆశీస్సులతో జరిగిన ఈ ఉత్సవాలకు భక్తులు అశేషంగా తరలి వచ్చి పాల్గొన్నారు.

**ఉదయం పాలకావిడి ఊరేగింపుతో ప్రారంభం..**

ఉదయం జరిగిన పాలకావిడి ఊరేగింపు మేధా దక్షిణామూర్తి ఆలయం నుండి ప్రారంభమై, సుబ్రహ్మణ్య స్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తూ వైభవంగా సాగింది. ఊరేగింపులో “సరవణ భవ” నినాదాలు మార్మోగి పీఠం ప్రాంగణం భక్తి తరంగాలతో నిండిపోయింది. స్వామివారికి అర్పించిన పాలకావిడి దర్శించేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. తరువాత జరిగిన పంచామృత అభిషేకం వైదిక మంత్రోచ్ఛారణల నడుమ అత్యంత భక్తి భావంతో నిర్వహించారు. పంచామృతంతో చేసిన అభిషేకం భక్తులకు ప్రత్యేక ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది.

**సాయంత్రం కల్యాణోత్సవం భక్తులను ఆకట్టుకుంది..**

సాయంత్రం జరిగిన శ్రీ వల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివారి కల్యాణోత్సవం మహోత్సవాల శోభను మరింత పెంచింది. మంగళవాయిద్యాల నాదం, వేదపండితుల ఆశీర్వచనాలతో పీఠ ప్రాంగణం కళకళలాడింది. స్వామివారి దివ్య కళ్యాణాన్ని దర్శించేందుకు భక్తులు బారులు తీరి నిలబడ్డారు. భక్తులు సమర్పించిన హారతులు, పుష్పార్చనలు వాతావరణాన్ని మరింత పవిత్రంగా మార్చాయి.

**భక్తుల గుంపులతో పీఠం సందడి..**

ఈ మహోత్సవాలకు అన్ని వయో వర్గాల భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దివ్యానుగ్రహం పొందారు. ప్రత్యేక దర్శనం, సేవలు, పూజల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పీఠాన్ని సందడిగా మార్చారు.

**మహోత్సవాల ప్రత్యేకత..**

సంప్రదాయాచారాలకు ప్రాముఖ్యత, పీఠాధిపతుల ఆశీర్వచనాలతో జరిగిన వేడుకలు, వేదపండితుల మంత్రోచ్చారణలు, సంగీత నృత్య వేదికలు, ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తుల ఉత్సాహం. ఈసారి జరిగిన సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలు విశాఖ శ్రీ శారదా పీఠ చరిత్రలో మరొక అద్భుతమైన ఆధ్యాత్మిక ఘట్టంగా నిలిచాయి.

# నూతన భవనానికి శంకుస్థాపన.

.కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే %డ% ప్రభుత్వ విప్,తోయక జగదీశ్వరి.



**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 26 పెన్ పవర్.**సర్వ శిక్ష అభియాన్ భవనానికి శంకుస్థాపన చేసిన కురుపాం ఎమ్మెల్యే.కురుపాం మండల కేంద్రంలో శివన్నపేటలో సర్వ శిక్ష అభియాన్ నూతన భవన నిర్మాణ పనులకు బుధవారం నాడు ప్రభుత్వ విప్ %డ% కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సంబంధింత అధికారులకు పనులు తొందరగా ప్రారంభించి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలనదే లక్ష్యం అని అభివృద్ధి సంక్షేమం జోడెడ్లుగా సమానంగా వెళ్లాలని కూటమి యొక్క లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ కడ్రక కళావతి,మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతమ్మ,మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్,మాజీ ఎంపీపీ రమణమూర్తి,పిఎసిఎస్ చైర్మన్ కిషోర్,రామకృష్ణ,శ్రీను,నాగేశ్వరరావు,సంబంధి త అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ.పీ.ఆర్.బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా ఉద్యానవన విందు!

సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్న విద్యార్థినులు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,నవంబర్ 26:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని దేరాల గ్రామంలోని ఏ.పీ.ఆర్. గర్ల్స్ జూనియర్ కళాశాలలో ఉద్యానవన విందు (గార్డెన్ పిక్నిక్) కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మరియు మండలంలోని ఉన్నతాధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అతిధులకు కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా తహసీల్దార్ హెచ్ అన్నాజీ రావు,ఎంపీడీఓ రమణ బాబు,ఎస్ఐ సురేష్,నోడల్ ప్రిన్సిపాల్ వై. పారయ్య,ప్రిన్సిపాల్ ఆర్.వరలక్ష్మి, ఏ.పీ.ఆర్. బాయ్స్ కళాశాల ప్రిన్సిపాల్ పి.కేశవరావు, జి.కే వీధి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ వి.రమణ రావు,కేజీబీవీ ప్రిన్సిపల్ నాగలక్ష్మి,వైద్యులు తదితర అధికారులు పాల్గొన్నారు.విద్యార్థుల సృజనాత్మకత మరియు క్రీడా, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా కార్యక్రమం ఎంతో అందంగా, ఉల్లాసభరితంగా సాగింది.

# ముంచంగిపుట్టులో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

- అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో గెస్ట్ హౌస్ నుంచి అంబేద్కర్ పార్క్ వరకు విద్యార్థులు భారీ ర్యాలీ.
- రాజ్యాంగ విలువలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలి.
- అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యుడు, ఉపాధ్యాయుడు రొబ్బ చంద్రశేఖర్.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 26.**ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పార్కు అవరణలో అంబేద్కర్ ఆశయ సాధన కమిటి అధ్వర్యంలో భారత రాజ్యంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యుడు రొబ్బ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. భారత రాజ్యసభలో 1949లో భారత రాజ్యాంగ కమిటీ ముసాయిదను చట్టబద్ధం చేసిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో ఎనలేని కృషి చేశారని, భారతదేశంలో రాజ్యాంగం ఒక అద్భుతం అని ఆయన అభివర్ణించారు. గిరిజన మేధావులు ఉద్యోగ మేధావులు ప్రతి ఒక్కరూ రాజ్యాంగంపై గిరిజన ప్రాంతంలో గల గిరిజన ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో రాసేందుకు రెండు సంవత్సరాల 11నెలలు 18రోజులు పట్టిందన్నారు. భారత రాజ్యాంగని ప్రతి పౌరుడు గౌరవించి లోబడి ఉండాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాలు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరి చేతుల్లో ఉండాలని అప్పుడే రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకునే అవకాశం నిండుగా ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం పలువురు వక్తలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన కృషిని అభివర్ణించారు. రాజ్యాంగాన్ని లోబడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిటిడబ్ల్యూ బాలురు-1, 2 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బి. శంకర్ రావు, ఉపాధ్యాయులు కె. ఆదినారాయణ, సిహెచ్ ధనుర్జయ్, పి.గిరీష్ బాబు, ఎస్.నారాయణ, టి.చిన్న కొండబాబు, కె.రాజారావు, కె.కళ్యాణ్, కె.గంగభవాని, పి.అప్పలనాయుడు, టి.లవకుశ, గణేష్, బి. శంకర్,కె. కృష్ణారావు, దీక్షపాతి, నాగభూషణ్, బాలకృష్ణ, పంచాయితి అభివృధి అధికారి సింహాచలంతోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై సమీక్షా సమావేశం

దామనపల్లి ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు!







**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 26:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై సమీక్షా సమావేశం నిర్వహించారు.చింతపల్లి క్లస్టర్ పథక సహాయ సంచాలకులు లాలం సీతయ్య మరియు ఎంపీడీవో బి.వి.రవణ బాబు అధ్యక్షతన నిర్వహించబడింది. పథకం సిబ్బంది పాల్గొని,లేబర్ ఇన్సూరెన్స్ అమలు,ఉపాధి శ్రామికులకు వంద రోజులు పని కల్పించడం, భువన్ ఫోటోలు అప్లోడ్ చేయడం,స్ప్రింగ్ షేడ్స్ నిర్మాణం.ఉద్యానవన పంటల పరిణామాల సమీక్ష వంటి వాటిపై అవగాహన పొందారు. పంచాయతీ వారీగా ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో కూలంకుసంగా రివ్యూ నిర్వహించడం జరిగింది. లక్ష్యాలను చేరుకోని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రతిపాదనలు సమీక్షలో నిర్ణయించబడ్డాయి.ముందస్తు అనుమతులు లేకుండా గైర్హాజరైన దామనపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ కె. వివేకానంద దొర మరియు దావనపల్లి టెక్నికల్ అసిస్టెంట్ బి. గోవర్ధన్ రాజులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీవో రాంప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# అన్నదాతల శ్రేయస్సే ప్రభుత్వ ప్రాధాన్యం

భీమిలి ఎమ్మెల్యే గంటా





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 26 :**రైతు అభివృద్ధి, వ్యవసాయ రంగ బలోపేతం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. "రైతన్న మీ కోసం" వారోత్సవాల సందర్భంగా బుధవారం ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయతీ లోని చీమల మెట్టపాలెం గ్రామాన్ని ఆయన సందర్శించారు.గంటా గ్రామంలో పలువురు రైతుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 'అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్' పథకం కింద రైతుల ఖాతాల్లో జమ అయిన 14 వేల రూపాయల రెండు విడతల సహాయంపై వివరాలు సేకరించారు. అధిక దిగుబడి కోసం వ్యవసాయ శాఖ అందిస్తున్న సాంకేతిక సూచనలు, పంటల ఎంపిక, నీటి నిర్వహణ, ఎరువుల విత్తనాల సరఫరా పరిస్థి తులపై కూడా విచారించారు.రైతు తన పంటకు తాను ధర నిర్ణయించే స్వావలంబన రావాలన్న దే ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆధునికీకరించేందుకు, విలువ ఆధారిత పంటల సాగును ప్రోత్సహిం చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కరపత్రాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో భీమిలి ఎమ్ సి చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, బి.ఆర్.బి. నాయుడు, పాంద్రంగి అప్పలరాజు, శాఖారి శ్రీనివాస్, గండ్రెడ్డి సోమినాయుడు, రౌతు నాగరాజు, కర్రి శ్రీనివాస్, కోరాడ వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో బంగారమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధ వారం వెంకటాపురంలో కొత్తగా నిర్మించిన బంగారమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.

# కొత్తూరు, బొడ్డిగూడలో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





- వనభసింగి పంచాయతీ సర్పంచ్ వి లక్ష్మణ్.
- మ్యాజిక్ బస్ ఎంప్లాయిబ్యూలిటీ ఎడ్యుకేటర్ కె యువరాజు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 26.**మండలంలో గల వనభసింగి పంచాయతీ కొత్తూరులో సర్పంచ్ వి లక్ష్మణ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం అందిస్తూ రూపొందించబడిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించ బడిందన్నారు. గ్రామస్తులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటాన్ని పూలమాలతో ఘనంగా సత్కరించినట్లు సర్పంచ్ తెలిపారు. అదేవిధంగా జర్జుల పంచాయితీ బొడ్డిగూడలో మ్యాజిక్ బస్ ఎంప్లాయ్ బ్యూలిటీఎడ్యుకేటర్ కాంతారి యువరాజు ఆధ్వర్యంలో 76వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువరాజ్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత దేశం ఎలా నడవాలి, ప్రజలకు ఎలాంటి హక్కులు ఉండాలి, మన బాధ్యతలు ఏమిటి అనే వాటిని రాజ్యాంగం చెబుతుందన్నారు. రాజ్యాంగం నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి అద్భుతం అన్నారు. పిల్లలందరికీ 6 నుండి 14 సంవత్సరాల వయసులో విద్యను హక్కుగా రాజ్యాంగం కల్పించిందన్నారు. పిల్లలు బాగా చదివి రాష్ట్రం, దేశం కొరకు పని చేయాలని సూచించారు. ప్రతి వ్యక్తులు భారత రాజ్యాంగాన్ని లోబడి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమాలలో మండల తెలుగు యువత అధ్యక్షులు ఎం చిన్ని బాబు, బలరాం, సచివాలయం సిబ్బంది, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం.




**గుమలక్ష్మీపురం నవంబర్ 26 పెన్ పవర్.** గుమ్మలక్ష్మీపురం మండలం దుడుఖలు పంచాయతిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు సర్పంచ్ ఎన్ నిలవతి,ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజెపి ఎస్టీ జిల్లా మోర్చా అదక్షులు నిమ్మక సింహాచలం పాలుగొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.ప్రజాస్వమ్యం,గణతంత్రం,రాజ్యాంగా నిర్మించుకోవడానికి పౌరలందరికీ,ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచనలోనూ భావ ప్రకటనలోనూ విశ్వాసంలోనూ సమానత్వాన్ని అంబేద్కర్ చేకూర్చాలని ఆయన అన్నార.1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్లో నిర్మాణం చేసుకొని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మనందరినీ మరొకసారిగుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 52 మంది పిల్లల చదువును కాపాడాలి!

కొండపల్లి పాడు పాఠశాలలో టీచర్ కొరతకు స్థానికులు ఆవేదన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 26:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం మొండిగెడ్డ పంచాయతీ పరిధిలోని కొండపల్లి పాడు గ్రామంలో, 52 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ, ప్రభుత్వ పాఠశాలలో ఏ ఉపాధ్యాయుడు లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఆవేదనకు గురి చేసిందని తెలిపారు.గత నెలలో ఇక్కడ విధులు నిర్వహించిన ఉపాధ్యాయుడు నూకరాజు పదవి విరమణ పొందినప్పటికీ, కొత్త ఉపాధ్యాయుని నియామకం చేయకపోవడం వల్ల విద్యార్థుల చదువు నిలిచిపోవడం, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపే భయంతో స్థానికులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ అధికారులు మరియు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని నూతన ఉపాధ్యాయుని నియమించాలని 52 మంది విద్యార్థుల భవిష్యత్తును పరిరక్షించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.అడపా సత్తిబాబు, బోయిన రామారావు నేతృత్వంలో యువత, గ్రామ పెద్దలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ, తక్షణమే ఉపాధ్యాయుని నియమించవలసిందని డిమాండ్ చేస్తున్నారు.టీచర్ లేని పాఠశాల సమస్యకు ప్రభుత్వ స్పందన లేకపోవడంతో గ్రామంలో విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్రమైన ప్రభావం ఉంది.

# దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శైవ శక్తి ఆలయాల్లో





ప్రత్యేక పూజలు, ఉత్సవాల్లో పాల్గొన్న వేడి కదం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 26 :** విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ శాసనస భ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మంగళవారం వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు వార్డులలో జరిగిన ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొనడంతో ఆయా ప్రాంతాలు ఉత్సాహభరి తంగా మారాయి.కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మహోత్సవ కమిటీ పరిచయ కార్యక్ర మం శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవాల యంలో మార్గశిర మహోత్సవ నిర్వహణకు సంబంధించిన ఉత్సవ కమిటీ పరిచయ కార్య క్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించిన అనంతరం, కార్యని ర్వాహక అధికారి శోభారాణి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులకు కండువా అందించి అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్సవాన్ని ఘనంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించేం దుకు అందరూ కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు, కుటుంబ సభ్యులు, స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

32వ వార్డు నేరెళ్ల కోనేరు వద్ద వినాయక ఆలయ వార్షికోత్సవం

32వ వార్డులోని నేరెళ్ల కోనేరు వద్ద శ్రీ గణేశ ఆలయ వార్షికోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కౌంటర్‌ను ప్రారంభించి, భక్తులకు స్వయంగా ప్రసాదం వడ్డించారు.

కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కందుల నాగరాజు, వార్డు అధ్యక్షులు అర్జున్, ఆలయ పెద్దలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

29వ వార్డు చందక వీధిలో సుబ్రహ్మణ్య స్వామి షష్టి వేడుక

29వ వార్డులో చందక వీధిలో నిర్వహించిన సుబ్రహ్మణ్య స్వామి షష్టి మహోత్సవంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం అన్నప్రసాదం భక్తులకు వడ్డించి సేవా కార్యక్ర మంలో భాగమయ్యారు.స్థానిక కూటమి నేతలు కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

ప్రతి కార్యక్రమంలో భక్తులతో కలిసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పర్యటన ప్రాంతాల్లో పండుగ?ని నెలకొల్పింది.



# వైసిపి పార్టీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 26 :**మద్దిలపాలెం కృష్ణ కాలేజ్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఈ రోజు రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించుకుని డా. బి.ఆర్. అంబేద్క ర్ కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు గొల్ల బాబు రావు, జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు కలిసి చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించా రు.రాజ్యసభ సభ్యులు గొల్ల బాబు రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశంలోని ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలను తొలగించేలా రూపుదిద్దుకున్నదని పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన రాజ్యాంగం భారతదేశానిదేనని తెలిపారు. అయితే రాష్ట్రం లో నేడు రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందని, బడుగు బలహీన వర్గాలపై కూటమి పాలన అన్యాయం చేస్తోందని విమర్శించారు.జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శం అని, అంబేద్కర్ విలువలను కూటమి ప్రభు త్వం పక్కనబెడుతోందని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాకుండా 'రెడ్‌బుక్ రాజ్యాం గం'ను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని ఆరోపించారు. బడుగు బలహీన వర్గాల నిజమైన అభ్యున్నతికి వైఎస్ జగన్ చేసిన సేవలను ఆయన గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్, మళ్ళ విజయ ప్రసాద్, మొల్లి అప్పారావు, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్ కుమార్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు డా. సిఎంఎ జహీర్ అహ్మద్, పిన్నమరాజు సతీష్ వర్మ, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు చెన్న దాస్, డి శ్రీనివాస్, రమణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా రాష్ట్ర అనుబంధ అధ్యక్షులు బొల్లావరపు జాన్ వెస్లీ, ఎస్.ఎన్.కె. మహంతి, జివిఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర, జోనల్ విభాగం అధ్యక్షులు అంబటి నాగ వినాయక శైలేష్, ముట్టి సునీల్ కుమార్, తుమ్మలూరి జగదీష్ రెడ్డి, జిల్లా విభాగం అధ్యక్షులు పేడాడ రమణి కుమారి, సనపాల రవీంద్ర భరత్, బర్కత్ అలీ, కటికాల కల్పనా, కర్రి రామ రెడ్డి, పీల ప్రేమ కిరణ్, జగదీష్, శ్రీదేవి వర్మ పినంత్స, వంకాయల మారుతి ప్రసాద్, దేవరకొండ మార్కండేయులు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సిరి వినాయక ఆలయ 23 వార్షికోత్సవం





**అల్లిపురం. పెన్ పవర్ నవంబర్ 26** సిరి వినాయక ఆలయ 23 వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ముందుగా స్వామివారి దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన అన్న దానాన్ని ప్రారంభించారు. సుమారు మూడు వేల మంది భక్తులు పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిరి వినాయకుడి కరుణా కటాక్షాలు అందరి పైనా ఉండాలని ఆకాంక్షించారు. స్థానిక కార్పొరేటర్ కందుల నాగరాజు మాట్లాడుతూ.. తమ ప్రాంతంలో భక్తుల కొంగుబంగారంగా సిరి వినాయక స్వామి విలసిల్లు తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సిరి వినాయక ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు రమేష్, మహమ్మద్ సలీం , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దక్షిణ వైసీపీలోకి క్రిస్టియన్ మైనార్టీ నేత సొండి సుధాకర్ చేరిక

వాసుపల్లి గణేష్ కుమార్ చేత కండువా ఆహ్వానం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 26 :**దక్షిణ ప్రాంతంలో వైయస్ఆర్సీపీకి మరింత బలం చేకూరేలా క్రిస్టియన్ మైనార్టీ విభాగానికి చెందిన ప్రముఖ నాయకుడు సొండి సుధాకర్ బాబు బుధవారం పార్టీ శ్రేణుల్లో చేరారు. 32వ వార్డు అధ్యక్షుడు రాజారెడ్డి సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో, మాజీ ఎమ్మెల్యే మరియు దక్షిణ నియోజకవర్గ సమన్వయ కర్త వాసుపల్లి గణేష్ కుమార్ సుధాకర్ బాబుకు కండువా కప్పి అధికారికంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన సుధాకర్ బాబు,కూటమి ప్రభుత్వంలో క్రిస్టియన్ మైనార్టీలపై జరుగుతున్న అన్యాయాలు తీవ్ర నిరాశ కలిగించాయని, ఆ నిరాశే వైసీపీలో చేర డానికి ప్రధాన కారణమని తెలిపారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో క్రిస్టియన్ మైనార్టీలకు ఇచ్చిన గౌరవం, అవకాశాలు, సముచిత స్థానం గుర్తుచేసుకుంటూ ఇలాంటి నాయకత్వమే రాష్ట్రానికి తిరిగి అవసరం అని వ్యాఖ్యానించారు.దక్షిణ ప్రాంతంలో ప్రజల సమస్యలు, క్యాడర్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న వాసుపల్లి గణేష్ కుమార్ వంటి నాయకుడు వైసీపీలో ఉండటం సంతోష కరం అని ఆయన అన్నారు.

వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, పార్టీ లో చేరిన సుధాకర్ బాబుకు, ఆయనను పరిచ యం చేసిన రాజారెడ్డికి అభినందనలు తెలిపా రు. క్రిస్టియన్ మైనార్టీ సమస్యలను వైసీపీ ఎప్పటికీ నిర్లక్ష్యం చేయదని, వాటి పరిష్కారా నికి పార్టీ తరఫున బలమైన ప్రయత్నాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సౌత్ మహిళా అధ్యక్షురా లు వాసుపల్లి బంగారమ్మ, సౌత్ అంగన్వాడీ ప్రెసిడెంట్ కొణతాల కృష్ణవేణి, వార్డు నాయ కులు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి మిరియాల 14న 86వ జయంతి వేడుకలు






**శతజయంతి వరకు ప్రత్యేక కార్యక్రమాలు**

**విశాఖ పెన్ పవర్ నవంబర్ 26 :**కాపుల ఆత్మగౌరవ ప్రతీక.. అన్ని సామాజిక వర్గాలను తనవిగా భావించి తెలుగునాట ఎంతో మందికి ఆపన్న హస్తం అందించిన


స్వర్గీయ మిరియాల వెంకటరావు 86వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.. బుధవారం డాబా గార్డెన్స్ వి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆహ్వాన కమిటీ తరపున జనసేన పార్టీ నాయకురాలు పసుపులేటి ఉషా కిరణ్..పసుపులేటి శేఖర్ లు మాట్లాడుతూ డిసెంబర్ 14న నగరంలోనీ విఎంఆర్డిఏ బాలల ప్రాంగణంలో మిర్యాల వెంకటరావు 86వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో పలువురు ముఖ్యమంత్రులు.. మంత్రులు.. ఎంతో మంది ప్రముఖులతో సన్నిహితముగా మెలగడంతో పాటు తనదైన శైలిలో సహాయ కార్యక్రమాలు నిర్వహించిన ఘనత మిరియాలకే దక్కుతుందన్నారు... ప్రతి ఏటా మిరియాల జయంతి వేడుకలను ఒక్కొక్క ప్రాంతంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది విశాఖలో నిర్వహిస్తున్నామని డిసెంబర్ 14న పలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.. ఆరోజు ఉదయం 10 గంటల నుంచి మిరియాల వెంకటరావు చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించడంతోపాటు ఆయనపై రూపొందించిన ప్రత్యేక పుస్తకాన్ని కూడా ఆయన తనయుడు సీనియర్ ఐఏఎస్ అధికారి మిరియాల శేషగిరి బాబు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగుతుందన్నారు.. అలాగే శత జయంతి ఉత్సవాలు నిర్వహణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు..

అప్పటివరకు ఆయన జయంతి కార్యక్రమాలను అన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తామన్నారు.. ఆహ్వాన కమిటీ తరపున గంట్ల శ్రీనుబాబు

కే వి వి సత్యనారాయణ .. జెర్రి పోతుల మోహన్ కుమార్ లు మాట్లాడుతూ మిరియాల ఆశయ సాధనకు తామంతా కృషి చేస్తామన్నారు.. ఇప్పటికే మిరియాల ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు..ఎంతో మందికి మార్గదర్శకంగా నిలిచిన మిరియాల భవిష్యత్ తరాలకు బాటలు వేశారన్నారు.. ఈ కార్యక్రమంలో కోటపోతుల శ్రీనివాస్ ఆకుల మురళి.. సుబ్బు విశ్వనాథ్ తదితరులతో కలిసి ఆహ్వాన కమిటీ ప్రతినిధులు అంతా మిరియాల 86 వ జయంతి వేడుకలకు సంబంధించిన గోడ పత్రిక ఆవిష్కరించారు.

# టిడిపిలో చేరిన కాకి గంగరాజు

200 మందిని టిడిపి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే వెలగపూడి







**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు 26:**తూర్పు నియోజకవర్గం 11వ వార్డులో కూటమి ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై చంద్రబాబు పరిపాలనకు మద్దతు తెలుపుతూ, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి నాయకత్వానికి బలం చేకూరుస్తూ ప్రజా సంక్షేమం కలల సహకారం చేస్తున్న లోకేష్ నాయకత్వానికి బలపరుస్తూ 11వ వార్డుకు చెందిన సాయిరాం క్యాటరింగ్ అధినేత కాకి గంగరాజు ఆధ్వర్యంలో సుమారు 200 మంది ఎమ్మెల్యే వెలగపూడి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని సాదరంగా ఆహ్వానిస్తూ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గంగరాజు.మాట్లాడుతూ కుటుంబ ప్రభుత్వం ఆదేశాలు మేరకు వెలగపూడి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, పార్టీ ప్రవేశపెట్టిన పలు పథకాలను ప్రజల్లో చేరవేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని, ఓటు మీ ప్రభుత్వం రాష్ట్రంలోనే కాకుండా వార్డుల వారీగా కూడా అందరిని సమన్వయ పరుస్తూ సమన్యాయంతో ముందుకు వెళ్తానని, పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ వెన్నంటే నిలుస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఓమ్మి సన్యాసి రావు,11 వ వార్డ్ అధ్యక్షులు ముగడరాజారావు. వార్డ్ ఇంచార్జ్ అచ్యుత్ రావు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుడుగూరు గోవిందు.9, 10,11,12,13, వార్డుల అధ్యక్షులు సుబ్బరాజు,గాడు అప్పలనాయుడు,ఒమ్మి అప్పలరాజు.ఏడువాక సన్యాసిరావు.గాడి సత్యం. సీనియర్ నాయకులు బుధ అప్పారావు కృష్ణంరాజు ధర్మారావు రేఖ జ్యోతి. కెల్లా సత్యనారాయణ.సురేష్. కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, సభ అనంతరం నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.


## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపిడివో కె.ధర్మారావు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 26.**నిరుద్యోగ యువతీ, యువకులు ఉద్యోగ, ఉపాధి కోసం ఈ నెల 28న అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపినట్లు స్థానిక ఎంపిడివో బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో 12 ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని, టెన్త్, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు జాబ్ మేళాకు అర్హులని, జాబ్ మేళాలో అర్హత సాధించిన వారికి ఆయా కంపెనీల ప్రతినిధులు అక్కడికక్కడే ఆఫర్ లెటర్ లు అందజేస్తారని అన్నారు. ఈ అవకాశాన్ని మండలంలో గల నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు6302636174, 7569923256 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## భారత రాజ్యాంగ రూపకర్తకు ఘన నివాళు.



**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 26 పెన్ పవర్.**కురుపాం నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నాడు భారత పౌరులందరికీ సమాన హక్కులు న్యాయం,స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతృత్వలు కల్పించిన రాజ్యాంగం ఆమోదం పొందిన సుదినం సందర్భంగా రావాడ కూడలిలో ఉన్న రాజ్యాంగ రూపకర్త,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని స్మరించుకుంటూ వారి విగ్రహానికి ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.డాక్టర్ అంబేద్కర్ రచించిన హక్కులను మన చట్టాలను కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడికి మన అందరి బాధ్యత కూడ అని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి,ఎంపీడీవో ఉమామహేశ్వరి,గుమ్మలక్ష్మీపురం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతి,డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో,నాయకులు రమణమూర్తి,శ్రీను, రామకృష్ణ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రెండు గదుల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

- రెండు గదుల్లో అన్ని తరగతులు
- పెదబరడ పంచాయతీ కృష్ణాపురం
- జడ్పీటీసీ పోతురాజుబాలయ్య ప్రశ్న
- సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 26 :-** చింతపల్లి మండలం పెదబరడ పంచాయతీ పరిధి కృష్ణాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జడ్పీటీసీ పోతురాజు బాలయ్య మాస్టారు సోమవారం సందర్శించారు. ముందుగా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం వద్ద పూలమాల వుంచి నివాళు లు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. తరువాత ఏర్పాటు చేసిన సమావేశంలో రాజ్యాంగ విలువలను విద్యార్థులు అవగాహన చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల పరిశీలనలో భాగంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన వివరంగా అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సుమారు 203 మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ కేవలం రెండు తరగతి గదులు మాత్రమే ఉండటంతో తరగతుల నిర్వహణ తీవ్ర ఇబ్బందులకు గురవుతోందని ఉపాధ్యాయులు తెలిపారు. మొదటి తరగతి నుండి పదో తరగతి వరకు ఉన్నా రెండు గదుల్లోనే బోధన సాగటం అసాధ్యం కావడంతో వరండాలలో, ఆరుబయట పాఠాలు కొనసాగించాల్సి వస్తోందని వారు విన్నవించారు. ఈ నేపథ్యంలో బాలయ్య మాట్లాడుతూ పాఠశాల ఏర్పాటు చేసే సమయంలో సంబంధిత అధికారులు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలి. ఇలా తరగతి గదులు లేకుండా పాఠశాల నడపడం సరైంది కాదు అని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల ప్రాంగణంలో కొంత ఖాళీ స్థలం ఉండటంతో అక్కడ రేకుల షెడ్డు నిర్మిస్తే కనీసం రెండింటి తరగతులు నిర్వహించవచ్చని ఉపాధ్యాయులు కోరగా, సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని బాలయ్య హామీ ఇచ్చారు. కలెక్టర్ స్పందించకపోయినా, దాతలను సంప్రదించి రేకుల షెడ్డు నిర్మాణం కోసం నా వంతు కృషి చేస్తాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యు.భద్రం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీఎంస్వనిధి పథకంలో వీధి వ్యాపారులకు రుణాల మంజూరు

మెప్మా పీడీ టీ. కనకరాజు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 26**:భారత ప్రభుత్వ ప్రధానమంత్రి స్వానిధి-2 పథకానికి సంబంధించిన స్వనిధి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని డిసెంబర్ 2, 2025 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించాలని కేంద్ర గృహనిర్మాణ , పట్టణాభివృద్ధి శాఖ జాయింట్ సెక్రటరీ ఆదేశించినట్లు మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ టీ. కనకరాజు వెల్లడించారు. ఈ ప్రచార కాలంలో వారానికి కనీసం ఒకసారి నగర, జిల్లా స్థాయిలో బ్యాంకు అధికారులతో ఉమ్మడి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.


ఈ సందర్భంగా పీడీ కనకరాజు మాట్లాడుతూ, వివిధ బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న పీఎం స్వనిధి రుణాలను త్వరితగతిన క్లియర్ చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు చెప్పారు. చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులకు సహాయం అందించేందుకు బ్యాంకులతో సమన్వయం కొనసాగుతోందని తెలిపారు. బుధవారం తూర్పు గోదావరి జిల్లాలోని నగర పాలక సంస్థ, కొవ్వూరు, నిడదవోలు పురపాలక సంఘాల పరిధిలో స్వనిధి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 214 యూనిట్లకు రూ. 52.30 లక్షల రుణాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి బుధవారం ప్రత్యేక డ్రైవ్ కొనసా గుతుందని తెలిపారు. రాజమ హేంద్రవరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడితోట బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పథక సంచాలకులు టీ. కనకరాజు హాజరై లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలను అందజేశారు. అర్హత కలిగిన అన్ని చిరు వీధి వ్యాపారులు ఇటువంటి క్యాంపులకు హాజరై బ్యాంకుల ద్వారా రుణాలు పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## జె.అన్నవరంలో పీహెచ్సీ నిర్మాణానికి భూమిపూజ.



**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 26:** ఏజెన్సీ ముఖద్వారమైన ఏలేశ్వరం మండలంలోని జె. అన్నవరం గ్రామంలో పీహెచ్సీ భవన నిర్మాణం వలన గిరిజనుల కు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఎంపీపీ గొల్లపల్లి నరసింహ మూర్తి అన్నారు.మండలంలోని జె.అన్నవరం గ్రామంలో పీహెచ్సీ భవనం నిర్మాణానికి ఎంపీపీ నరసింహ మూర్తి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్డతీగల, రాజ ఒమ్మంగి బండల గ్రామాలకు చెందిన గ్రామాలకు వైద్య సదుపాయం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం నిర్మించబడుతున్న పీహెచ్సీ వలన గిరిజనులకు వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెద్దబాబు, గ్రామ టిడిపి నాయకులు అలర్క్ రాజు, సర్పంచ్ బాజంకుల కళ్యాణి, ప్రజాప్రతినిధులు,కూటమి శ్రేణులు పాల్గొన్నాయి.

# అంబేద్కర్ ఆశయాలతో ఆశ్రమ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం





**చిత్రలేఖన పోటీలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణ**

**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 26 :-** చింతపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల బాలురు%-%1లో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26న జరుపుకునే ఈ దినోత్సవాన్ని ఈసారి మరింత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామరాజు పడాల్ తెలిపారు. విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలపై అవగాహన పెంపొందించేందుకు పాఠశాల ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింది. కార్యక్రమానికి మండల విద్యా శాఖ అధికారులైన పనసల ప్రసాద్, బోడెం నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, విగ్రహానికి పాలాభిషేకం చేసి గౌరవ నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా అధికారులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర అపారమైనది. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛను హామీ ఇస్తుంది. చిన్న వయస్సు నుంచే రాజ్యాంగ విలువలను నేర్చుకుని ఆచరణలో పెట్టాలి అని సూచించారు. తరువాత ఉపాధ్యాయులు రాజ్యాంగంలోని పీఠికను చదివి వినిపించగా, విద్యార్థులు గాత్రపాఠంగా పునరావృతం చేసి కార్యక్రమానికి ప్రత్యేకతను చేర్చారు. విద్యార్థుల్లో పోటీతత్మకతను పెంపొందించేందుకు రాజ్యాంగ అంశాలపై ప్రశ్నోత్తరాలు, వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విజేతలను అధికారులు అభినందించారు. పాఠశాల ప్రాంగణాన్ని రాజ్యాంగ విలువలను ప్రతిబింబించే పోస్టర్లు, అంబేద్కర్ చిత్రాలతో అలంకరించారు. విద్యార్థులు రాజ్యాంగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు వినిపించారు. ఉపాధ్యాయులు రాజ్యాంగంలోని హక్కులు, ప్రాథమిక విధులను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు మేలు కలిగించడంలో పారదర్శకత, సమన్వయం తప్పనిసరి




**రబీ 2025-26 సీజన్‌పై సమీక్ష లో ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 26:**రబీ 2025-26 పంట సాగు నేపథ్యంలో గోదావరి డెల్టా సిస్టం పరిధిలో నీటి లభ్యత, ఆయకట్టు, సాగు ప్రణాళికలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై తూర్పు గోదావరి జిల్లా నీటిపారుదల సలహామండలి సమావేశం బుధవారం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. గోదావరి డెల్టా సిస్టం మొత్తం 8,96,507 ఎకరాలకు 93.26 టి.యమ్.సిల నీటి లభ్యత, సీలేరు, పోలవరం నిల్వలు, డిసెంబర్-మార్చి కాలంలో అంచన ఇన్ ఫ్లోస్ లను ఆమె సమీక్షించారు. నీటిపారుదల వ్యవస్థ ఆధునీకరణ, పశ్చిమ-తూర్పు డెల్టాలో చేపట్టవలసిన మరమ్మతులపై సమగ్ర దృష్టి పెట్టాలని సూచించారు. ఏజెన్సీలతో కాకుండా ఇరిగేషన్ అధికారులు స్వయంగా డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయాలని, ఓ అండ్ ఎం, ఆర్.ఆర్.ఆర్ ఆధునీకరణ పనులన్నీ అంతర్జిల్లా సమన్వయంతో జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్ ఇంజనీర్లు కలిసి సమీక్షలు నిర్వహించినప్పుడే గోదావరి డెల్టా సంక్లిష్ట నీటి పారుదల వ్యవస్థ స్థిరత్వం సాధ్యమవుతుందన్నారు. రైతులకు మేలు కలిగించే కీలక నిర్ణయాలు అమలులో పారదర్శకత, వేగం సమన్వయం తప్పనిసరి అని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, రబీ 2025%-%26 పంట సాగు సమయానికి అవసరమైన నీటి పంపిణీ, కాలువల సంరక్షణ , ఇంజినీరింగ్ పనుల ప్రాథమిక వివరాలను శనివారానికి సమర్పించాలని శాఖాధికారులకు ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ ఆధ్వర్యంలో రెవెన్యూ, సర్వే, ఇంజినీరింగ్ సిబ్బందిని సమన్వయం చేసి 60 రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. షట్టర్ మరమ్మతులు, బండ్ల పటిష్టత, కాటన్ మ్యూజియం నిర్వహణ వంటి అంశాల్లో దీర్ఘకాలిక పరిష్కారాల కోసం ప్రత్యేక నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇరిగేషన్ సూపరిం టెండింగ్ ఇంజనీ కే. గోపినాథ్ వివరాలు తెలియ చేస్తూ, గోదావరి డెల్టా సిస్టంను సంబంధించిన ఆయకట్టు, నీటి అవసరత, టి ఎం సి లభ్యత, సీలేరు%-% పోలవరం లింక్‌లను సమగ్రంగా వివరించారు. తూర్పు డెల్టా, పశ్చిమ డెల్టా, తొర్రిగెడ్డ పంప్ సిస్టం, కొవ్వాడ కాలువల కోసం 73,236 ఎకరాలకు 7.324 టి ఎం సి నీరు అవసరమని తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజ్, కాలువలు, డ్రైన్లలో జరుగుతున్న ఓ ,ఎం పనులు, స్టేట్ డిజాస్టర్ నిర్వహణ నిధుల పనులు పురోగతిని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మంజూరైన నిధులు, టెండర్ పురోగతి వంటి అంశాలు సమావేశానికి సమర్పించారు.

ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, ఓ ,ఎం నిధులతో చేపడుతున్న షట్టర్ మరమ్మతులు నాణ్యతతో చేయాలని సూచించారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, బురద కాలువ సమస్యల వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించారు. తొర్రిగెడ్డ, చాగల్నాడ్, పుష్కర్ ప్రాజెక్టులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కమర్షియల్ క్రాప్ ఏరియాలలో బండ్ల పటిష్టతను అత్యవసర ప్రాధాన్యంతో తీసుకోవాలని కోరారు.ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, గోదావరి ఘాట్ల , ధవళేశ్వరం బ్యారేజ్‌లోని 175 గేట్లలో 115 అనివార్యంగా మరమ్మతులు కావాల్సి ఉందని పేర్కొన్నారు. గత పాలకులు ఈ సూచనను నిర్లక్ష్యం చేశారన్నారు. ఈ సమావేశంలో ఈస్టర్న్ డెల్టా చైర్మన్ మూరలశెట్టి సునీల్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, ఇరిగేషన్ ఎస్ ఈ కే గోపినాథ్, ఆర్డీవోలు ఆర్. కృష్ణ నాయక్, రాణి సుస్మిత, పలువురు ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్, రెవెన్యూ , సలహా మండలి సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి కవచం



**ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**

**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 26:**సార్వభౌమ, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర భారతదేశ పౌరుల హక్కులకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం రక్షణగా నిలుస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రేచర్లపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడేందుకు, దేశ ఐక్యతకు భారత రాజ్యాంగమే ప్రధాన కవచమని చెప్పారు. ప్రతి పౌరుని హక్కులు, స్వేచ్ఛ, సమానత్వాన్ని కాపాడే పవిత్ర గ్రంథమని, 1949 నవంబర్ 26న ఆమోదించబడిన రాజ్యాంగం నేటికి 75 ఏళ్లు పూర్తి చేసుకోవడం చారిత్రక సందర్భమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొల్లాబత్తుల అప్పారావు, బూరిగ ఆశీర్వాదం, ఎండీ ఖాన్, అంబటి చిన్న, పలివెల రవి అనంత కుమార్, బంగారు సత్యనారాయణ, బుంగా నాగరాజు, దౌర్ల చిట్టిబాబు, కోలా ఎల్లారావు, బొడ్డుపల్లి నాని, వరప్రసాద్, బత్తిన ఉమా, సాదే సత్తిబాబు, లిఖితపూడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలి



**ఎంపీపీ సత్యనారాయణ**

**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 26.**ప్రతి భారతీయుడు రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి జి రాజ మనోహర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ సత్యనారాయణ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొర్ల పాటి రాములు హాజరయ్యారు. ముందుగా ఈ ఇరువురు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా మన దేశంలో రాజ్యాంగబద్ధంగా పాలన జరగడం ఆనందదాయకమన్నారు. ప్రతి భారతీయుడికి పౌరసత్వం స్వేచ్ఛ సమానత్వం భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు టిడిపి నాయకులు జ్యేష్ట శ్రీధర్, కూనపోము ప్రసాద్ బాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పడిన కొబ్బరికాయల ధరలు

**కాకినాడ, నవంబర్ 26, పెన్ పవర్:** కొబ్బరికాయలు ధరలు పెరగడంతో రైతులు, వ్యాపారులు ఆనందంలో మునిగిపోయారు. గత నాలుగు- ఐదు నెలలుగా పెరిగిన ధరలు కొనసాగాయి. అయితే గత కొద్ది రోజులుగా ధరలు పడిపోతున్నాయి. 1000 కొబ్బరికాయలకు గతంలో రూ. 26 వేలు పలుకగా.. ఇప్పుడు రూ. 10 వేలకు వచ్చింది. దీంతో ధర మరింత తగ్గుతుందేమోనని రైతులు, వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది. కాగా, పండుగలు లేకపోవడం, ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి పెరగడం వంటి కారణాలతో ధరలు తగ్గాయని చెబుతున్నారు.గత కొద్దికాలంగా కొబ్బరి ధరలు పెరుగుతూ వచ్చాయి. దీంతో కొబ్బరి రైతులు, వ్యాపారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఏడాది జూన్ నుంచి పెరుగుదల కనిపించింది. వెయ్యి కొబ్బరికాయలకు రూ. 26 వేల వరకు ధర పలికింది. కొబ్బరి రైతులకు కాసుల వర్షం కురిపించింది. ఇటీవల కొబ్బరికాయల ధరలు పెరగడంతో వ్యాపారులు కూడా సంతోషించారు. పెరిగిన ధరలు సుమారు 4 నెలలు కొనసాగాయి. అయితే గత కొద్ది రోజులుగా కొబ్బరి ధరలు తగ్గుతూ వస్తున్నాయి. దీంతో రైతులు, వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది.కాగా, ధర పెరిగిందని.. వ్యాపారులు కూడా లక్షల్లో కొబ్బరి నిల్వ కాయలను కొనుగోలు చేసి నిల్వ చేశారు. ఈ క్రమంలో కొబ్బరి వెయ్యి కాయలు దాదాపు రూ. 10 వేలు మాత్రమే పలుకుతున్నాయి. ధర పతనం కావడంతో వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది. ఒకేసారి కొబ్బరి ధర ఇంతలా పతనం కావడం ఎప్పుడూ జరగలేదని వ్యాపారులు పేర్కొంటున్నారు.కొబ్బరి ధరలు పడిపోవడానికి కొన్ని కారణాలను చెబుతున్నారు. ప్రస్తుతం ఎటువంటి పండుగలు కూడా లేకపోవడంతో కొబ్బరికి డిమాండ్ కూడా తగ్గింది. అంతేకాకుండా కర్ణాటక వంటి రాష్ట్రాల నుంచి కొబ్బరి ఎగుమతి ఎక్కువ ఉంది. దీంతో కొబ్బరి ధర పతనమైందని చెబుతున్నారు. కాగా, ధర పెరిగితేనే తాము నష్టాల నుంచి బయటపడతామని వ్యాపారులు అంటున్నారు. ఈ నేపథ్యంలో కొబ్బరి ధరలు మరింత తగ్గుతాయేమోననిఆందోళన చెందుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోనే కొబ్బరి సాగు ఎక్కువగా ఉంటుంది. ఈ రెండు జిల్లాల్లో కలిపి దాదాపు 1.8 లక్షల ఎకరాల్లో కొబ్బరి సాగవుతోంది. అయితే అందులో ఒక్క కోనసీమ జిల్లాలోనే 1.10 లక్షల ఎకరాల్లో రైతులు కొబ్బరి సాగు చేస్తున్నారు. గతేడాది నుంచి కొబ్బరి ధర రూ. 10 వేలకు తగ్గడం లేదు. పచ్చికాయలతో పాటు నిల్వ కొబ్బరి కాయల ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాది ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్ మినహా మిగిలిన దక్షిణాది రాష్ట్రాలైనా తమిళనాడు, కర్ణాటక, కేరళలలో కొబ్బరి కాయల దిగుబడి భారీగా తగ్గిపోయింది. ఇది కాస్త ఆంధ్రా కొబ్బరి రైతులకు కలిసొచ్చింది. దీంతో జూన్- జులై సమయంలో ధర రూ. 22 వేలు పలికింది.ఇక లంక గ్రామాల్లో అయితే.. వెయ్యి కొబ్బరి కాయల ధర రూ. 23 వేల వరకూ పలికింది. కానీ ఇప్పుడు కొబ్బరి ధర రూ. 10 వేల దగ్గర కదలాడుతోంది. దీంతో మరింత తగ్గుతుందేమోనని రైతుల్లో ఆందోళన నెలకొంది.

## పరకామణి కేసులో ట్విస్టులు




**తిరుమల, నవంబర్ 26, పెన్ పవర్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కేసులు వెంటాడుతూనే ఉన్నాయి. టీటీడీ లడ్డు వివాదం నుంచి కల్తీ మద్యం కేసు వరకు వారిపై కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. అయితే గత ప్రభుత్వ హయాంలో కుంభకోణాల కంటే అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీ నేతల వ్యవహార శైలి మూలంగా కేసులు నమోదవుతుండడం విశేషం. తాజాగా తిరుమల పరకామణి కేసులో టీటీడీ మాజీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి కి నోటీసులు ఇచ్చింది ప్రత్యేక దర్యాప్తు బృందం. విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. దీంతో కరుణాకర్ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగించినట్లు అవుతోంది. ఎందుకంటే ఆయన టీటీడీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడే పరకామణి ఘటన జరిగింది. అందుకే తాజాగా నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది.

పరకామణి చోరీ కేసులో రవికుమార్ నిందితుడు. అప్పటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ ఫిర్యాదుదారుడు. అయితే మధ్యలో లోక్ అదాలత్ లో ఫిర్యాదుదారుడిగా ఉన్న సతీష్ రెడ్డి కేసు రాజీ చేసుకున్నారు. దీంతో కేసు కొట్టివేతకు గురయింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ప్రయోజన వ్యాజ్యం ఒకటి దాఖలు అయింది. దీంతో కోర్టు విచారణకు ఆదేశించడంతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. లోతైన విచారణ జరుగుతున్న సమయంలో ఫిర్యాదు చేసి రాజీ చేసుకున్న సీఐ సతీష్ కుమార్ ను విచారించింది సిట్. రెండోసారి విచారణకు వస్తుండగా మార్గమధ్యలో ఆయన అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు.సతీష్ కుమార్ అనుమానాస్పద మృతి పై అనేక రకాల అనుమానాలు ఉన్నాయి. హత్య ఆనవాళ్లు కనిపించాయి. కానీ ఈ ఘటన జరిగిన తర్వాత భూమన కరుణాకర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టారు. సతీష్ ది ఆత్మహత్యగా పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలీసులు హత్య కోణంలో విచారణ చేస్తుంటే ఆత్మహత్యగా ఎలా పరిగణిస్తారు అన్నది ఇప్పుడు ప్రశ్న. అలాగే టిటిడి పరకామణి నగదు చోరీకి సంబంధించిన కేసు రాజీ చేస్తుంటే టీటీడీ అధ్యక్షుడిగా ఏం చేస్తున్నారని ప్రత్యేక దర్యాప్తు బృందం అడిగే అవకాశం ఉంది. ఒకవైపు ఈ చోరీ కేసులో టీటీడీ పాత్రతో పాటు సతీష్ మరణం పై ఆత్మహత్యగా ఎందుకు మాట్లాడాల్సి వచ్చిందని.. భూమన కరుణాకర్ రెడ్డిని ప్రత్యేక దర్యాప్తు బృందం ప్రశ్నించే అవకాశం ఉంది.

## పదవుల పందరానికి సిద్ధం

**కాకినాడ, నవంబర్ 26, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీ కూటమిలో చాలామంది నేతలు ఇంకా పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. వారి విషయంలో చంద్రబాబు ఎటువంటి నిర్ణయం తీసుకోవడం లేదు. రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవుల వరకు చాలామంది నేతలకు ఓకే చేశారు. అయితే వాటికి మించిన స్థాయి పదవులు ఆశిస్తున్న వారి విషయంలో మాత్రం ఎదురుచూపులు తప్పడం లేదు. ఎందుకంటే పెద్ద పెద్ద పెదవులు భర్తీ చేయడానికి ఆ సమయం రావాలి. ముఖ్యంగా రాజ్యసభ తో పాటు ఎమ్మెల్సీ పదవులను ఖాళీ అయినప్పుడు మాత్రమే భర్తీ చేయాల్సి ఉంటుంది. అయితే 2026లో భారీ స్థాయిలో ఎమ్మెల్సీలతో పాటు రాజ్యసభ ఖాళీలు ఏర్పడతాయి. తప్పకుండా అప్పుడు నేతలను సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. అయితే గత ఎన్నికల్లో టిక్కెట్లు త్యాగం చేసిన వారు, పార్టీకి ప్రచారం చేసిన వారు, పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లినవారు పదవులు ఆశిస్తున్నారు. వారికి ఒక క్రమ పద్ధతిలో పదవులు ఇవ్వాల్సిన అవసరం ఉంది.సీనియర్ నేతల్లో ప్రధానంగా యనమల రామకృష్ణుడు, కేఈ కృష్ణమూర్తి, దేవినేని ఉమామహేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, వంగవీటి రాధాకృష్ణ, పిఠాపురం వర్మ, బుద్ధ వెంకన్న వంటి నేతలకు సర్దుబాటు చేయాల్సి ఉంది. ఇప్పటికే అశోక్ గజపతి రాజుకు లైన్ క్లియర్ చేశారు. ఆయన హోదాకు తగ్గట్టు గవర్నర్ పదవి ఇప్పించారు. ఇప్పుడు యనమల రామకృష్ణుడు కు ఏదో ఒక పదవి ఇవ్వాల్సిన అవసరం ఉంది. అయితే ఆయన రాజ్యసభ పదవి కోరుకుంటున్నారు. ఒకసారి పెద్దల సభలో అడుగు పెట్టాలని భావిస్తున్నారు. అంటే ఈ ఏడాదిలో ఆయనకు ఛాన్స్ వచ్చినట్టే. మరోవైపు దేవినేని ఉమామహేశ్వరరావుకు సర్దుబాటు చేయాల్సిన అవసరం ఉంది. ఆయన వైసీపీ నుంచి వచ్చిన వసంత కృష్ణ ప్రసాద్ కోసం మైలవరం టికెట్ ను వదులుకున్నారు. తప్పనిసరిగా ఆయనకు ఎమ్మెల్సీ కానీ.. రాజ్యసభ కానీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. రాజేంద్రప్రసాద్ సైతం పార్టీ వాయిస్ ను గట్టిగానే వినిపించారు. స్థానిక సంస్థల్లో తెలుగుదేశం పార్టీని సజీవంగా నిలబెట్టారు. రాజేంద్రప్రసాద్ తో పాటు బుద్ధ వెంకన్న లాంటి నేతలు 2014లో ఎమ్మెల్సీ పదవులు అందుకున్నారు. వారికి ఇప్పుడు అవే పదవులు ఇవ్వాల్సి ఉంది. వంగవీటి రాధాకృష్ణతోపాటు పిఠాపురం వర్మ పార్టీ కోసం త్యాగాలు చేయడమే కాదు.. కూటమి పార్టీలకు మద్దతుగా ప్రచారం చేశారు. వారికి సైతం ఎమ్మెల్సీ పదవులు సర్దుబాటు చేయాల్సి ఉంది.ఇప్పటివరకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవుల ఎంపిక జరిగింది. మూడు పార్టీలకు ప్రాధాన్యం దక్కింది. నేతలు నేతలు వారి స్థాయి బట్టి పదవులు కేటాయించారు. అయితే ఇప్పుడున్న మిగిలిన నేతలు అంతా రాజ్యసభ తో పాటు ఎమ్మెల్సీ పదవులు ఆశిస్తున్నవారే. ప్రస్తుతం 30 మందికి పైగా వైసీపీ ఎమ్మెల్సీలు శాసనమండలిలో ఉన్నారు. ఏడు రాజ్యసభ సీట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉన్నాయి. ప్రాధాన్యత క్రమంలో 2028 వరకు ఇవన్నీ ఖాళీ కానున్నాయి. ఇప్పటికే ఓ ఐదు ఆరుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. కానీ చైర్మన్ ఆమోదించలేదు. అయితే పదవీ విరమణ చెందిన వారి స్థానంలో తప్పకుండా కూటమికి లభిస్తాయి. వచ్చే ఏడాది ఓ మూడు రాజ్యసభ స్థానాలతో పాటు 10 వరకు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయ్యే అవకాశం ఉంది. అదే జరిగితే మొత్తం ఖాళీల భర్తీ జరగనుంది. వెయిటింగ్ లిస్టులో ఉన్న టిడిపి నేతలకు పదవులు లభిస్తాయి. ఆపై 13 జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ పోస్టులు సైతం కొందరికి ఇచ్చే అవకాశం ఉంది. అలా వారందరినీ సర్దుబాటు చేస్తారు చంద్రబాబు. ఒక విధంగా చెప్పాలంటే 2026 పదవుల జాతర అని చెప్పవచ్చు.

# గ్రేటర్ అమరావతికి కేంద్రం గ్రీన్ సిగ్నల్


**విజయవాడ, నవంబర్ 25, పెన్ పవర్:** అమరావతివిషయంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా గత అనుభవాల దృష్ట్యా అమరావతికి చట్టబద్ధత కల్పించాలన్నది ప్రధాన డిమాండ్. అయితే ఇప్పుడు ఆ దిశగా అడుగులు పడుతున్నాయి. త్వరలో పార్లమెంట్ ముంగిటకు అమరావతి బిల్లు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సైతం కోరినట్లు సమాచారం. తాజాగా సిఆర్డిఏ అధికారులకు అమరావతి రైతులు కోరింది ఇదే. ఒకసారి చట్టబద్ధత కల్పిస్తే అమరావతి రాజధానిని కదిలించలేరన్నది రైతుల వాదన. దానిని గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించింది రాష్ట్ర ప్రభుత్వం. కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వచ్చే నెలలో అమరావతి రాజధాని బిల్లు పార్లమెంట్ ముంగిటకు వచ్చే అవకాశం కనిపిస్తోంది.అమరావతిలో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. ప్రస్తుతం అమరావతిలో 29 పంచాయితీలే ఉన్నాయి. అయితే ఇటు విజయవాడ, అటు గుంటూరును కలుపుకొని అమరావతిని ఏకైక నగరంగా గుర్తిస్తే.. గ్రేటర్ హైదరాబాద్ గా మారుతుంది అన్నది చంద్రబాబు ఆలోచన. మొన్న ఈ మధ్యన అదే ప్రకటన చేశారు చంద్రబాబు. 29 పంచాయతీలను అమరావతిగా గుర్తించడం అనేది భావ్యం కాదని.. అమరావతి అనేది ఒక సువిశాల నగరంగా ప్రపంచానికి పరిచయం చేయాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అయితే ఇప్పుడు చట్టబద్ధత కల్పించే విషయంలో ఎలా ముందడుగు వేయాలి అన్నది బాబు ముందున్న అంశం. అయితే వచ్చే ఏడాది వరకు నగరపాలక




సంస్థలతో పాటు మున్సిపాలిటీలకు పదవీకాలం గడువు ఉంది. అయితే అంతకంటే ముందే ఈ నగరాలను, పట్టణాలను, పంచాయితీలను అమరావతి కిందకు తెచ్చేందుకు చంద్రబాబు సర్కార్ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.గ్రేటర్ హైదరాబాద్ తరహాలో.. గ్రేటర్ అమరావతిని తెస్తే బాగుంటుందన్న అభిప్రాయం అధికార వర్గాల్లో ఉంది. ఎందుకంటే అటు విజయవాడ, ఇటు గుంటూరు మధ్య అమరావతిని అభివృద్ధి చేయాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అమరావతికి ఆ రెండు నగరాలు తోడైతే ప్రపంచంలోనే ఏకైక నగరంగా నిలపవచ్చు అన్నది కూడా ఆయన ఆలోచన. అందుకే ఈ మూడు నగరాలను కలిపి ఏకైక నగరంగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే ఎంతో బాగుంటుందని అధికారులు సైతం కీలక సూచనలు చేశారట. అయితే ఇప్పటికే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు కోరిందట. మొత్తానికి అయితే అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు అవసరమైన అడుగులు పడుతుండడం నిజంగా శుభ పరిణామం.

# కుప్పం, హిందూపురంలు రెండింటి అడ్డా

**తిరుపతి, నవంబర్ 26, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీ ఏర్పాటయి దాదాపు నలభై రెండేళ్లయింది. అయితే ఈ రెండేళ్లలో అస్సలు ఓటమి ఎరుగని నియోజక వర్గాలు ఆంధ్రప్రదేశ్ లో రెండే రెండు ఉన్నాయి. ఒకటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం ఒకటి కాగా, మరొకటి నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నియోజకవర్గం మరొకటి. ఈ రెండు నియోజకవర్గాల్లో ఓటమి అనేది తెలుగుదేశం పార్టీకి లేదు. ఇతర పార్టీలకు ఇక్కడి ప్రజలు గెలుపు అవకాశం ఇవ్వలేదు. అభ్యర్థులు ఎందరిని మార్చినా.. పార్టీలు అనేకం పుట్టుకొచ్చినా ఈ రెండు నియోజకవర్గాల్లో మాత్రం పసుపు జెండా నాలుగు దశాబ్దాల నుంచి ఎగురుతూనే ఉంది. అలాగే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రానప్పుడు కూడా ఇక్కడ టీడీపీ జెండా మాత్రం గెలుస్తూనే ఉంది. దీంతో పాటు ఇచ్ఛాపురం, ఉండి నియోజకవర్గాలకు కూడా అదే ట్రాక్ రికార్డు ఉంది. ఈ రెండు నియోజకవర్గాల్లో ఇప్పటి వరకూ పది సార్లు ఎన్నికలు జరిగితే ఇప్పటి వరకూ 9 సార్లు ఉండి, ఇచ్ఛాపురంలో టీడీపీ అభ్యర్థులను అక్కడి ప్రజలు గెలిపించుకున్నారు. కుప్పం నియోజకవర్గంలో 1983, 1985 ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గం నుంచి ఎన్.రంగస్వామి నాయుడు గెలిచారు. ఇక 1989లో చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోకి అడుగు పెట్టారు. 989, 1994, 1999, 2004, 2009, 2014, 2019, 2024 ఎన్నికలలో చంద్రబాబు నాయుడు గెలిచారు. మెజారిటీ కూడా పెద్దగా






మార్పులేకుండా గెలిచారు. కర్ణాటక, తమిళనాడుకు సమీపంలో ఉన్న ఈ నియోజకవర్గం చంద్రబాబుకు అడ్డాగా మారింది. ఇక ఇక్కడ ఎవరు పోటీ చేసినా ఓడి పోవడం ఖాయంగానే భావించి బరిలోకి దిగాల్సి వస్తుంది. అందులోనూ చంద్రబాబు నాయుడు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ఎన్నిక కావడంతో ఇక కుప్పం నియోజకవర్గం చంద్రబాబుకు, టీడీపీకి కేరాఫ్ గా మారింది. హిందూపురం నియోజకవర్గం కూడా అంతే. ఈ నియోజకవర్గం కర్ణాటక సరిహద్దుల్లో ఉంది. టీడీపీ ఏర్పాటయిన పదకొండు ఎన్నికల్లో టీడీపీయే గెలిచింది. 1983లో రంగనాయకులు, 1985, 1994లోనందమూరి తారక రామారావు, 1996లో నందమూరి హరికృష్ణ, 1999 లో వెంకటరాముడు, 2004లో పి. రంగనాయకులు, 2009 లో అబ్దుల్ ఘని, 2014, 2019, 2024లో నందమూరి బాలకృష్ణ వరసగా హ్యాట్రిక్ విజయాలను సాధించి నందమూరి సొంత నియోజకవర్గంగా మార్చుకున్నారు. వైసీపీ ఎన్ని ప్రయోగాలు చేసినా ఇక్కడ గెలుపు మాత్రం చిక్కడం లేదు.

# విజయసాయిరెడ్డి పార్టీ అడుగులు

**నెల్లూరు, నవంబర్ 26, పెన్ పవర్:** రాజకీయ పార్టీ పెట్టడం సులువే. కానీ దానిని నడపటమే కష్టం. రాజీనామా చేసినంత సులువు కాదు.. పార్టీని నడపటం. అలాగే ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ వాక్యూమ్ లేదు. అలాంటి చోట మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పార్టీ పెట్టి ఏం చేయాలని భావిస్తున్నారన్నది అర్థం కాకుండా ఉంది. గతంలోనూ విజయసాయిరెడ్డి మీడియా ఛానల్ ను పెడతానని ప్రకటించారు. తాజాగా రాజకీయ పార్టీని పెడతానని చెప్పారు. అయితే రాజకీయ పార్టీ నడపాలంటే కేవలం పేరు రిజిస్ట్రేషన్ చేస్తేనే సరిపోదు. దానికి కావాల్సిన అంగ, అర్థ బలాలుండాలి. కొత్త పార్టీ పెట్టి గతంలో అనేక మంది చేతులు కాల్చుకున్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా కొందరు గుర్తు చేస్తున్నారు. ఏపీలో మరొక కొత్త పార్టీ అవసరమా? అన్న చర్చ కూడా విజయసాయిరెడ్డి వ్యాఖ్యల తర్వాత నడుస్తుంది. వైసీపీకి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి తన రాజ్యసభ సభ్యత్వానికి కూడా వదులుకున్నారు. ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆయన రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు. విజయసాయిరెడ్డి మాత్రం ప్రస్తుతం ఏ



రాజకీయ పార్టీలో చేరే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. అవసరం వస్తే పార్టీ ఏర్పాటు చేయడానికీ వెనకాడనని చెప్పారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ పరాజయం తర్వాత పార్టీకి రాజీనామా చేయడానికి కారణాలు ఈ సందర్భంగా వెల్లడించారు. పలు వర్గాల నుంచి తీవ్రమైన ఒత్తిడి వచ్చినా దానికి లొంగలేదని చెప్పారు. జగన్ చుట్టూ ఉన్న కొంత మంది తప్పుదారి పట్టించడంతో పరిస్థితి మారిపోయిందని వ్యాఖ్యానించారు. కట్టుబాటు లేని వారి మాటలు నమ్మొద్దని జగన్‌కు సూచించినట్లు చెప్పారు. విజయసాయిరెడ్డి తాను రాజీనామా చేసిన తర్వాత రైతుగా మారాలనుకున్నానని, తాను వృత్తిరీత్యా చార్టెడ్ అకౌంటెంట్‌నని గుర్తుచేశారు. ఏ పార్టీ నుంచి ఆహ్వానం రాలేదని, తాను వెళ్లే ఉద్దేశ్యమూ లేదని తెలిపారు. అయితే పరిస్థితులు బలవంతం చేస్తే పార్టీ ఏర్పాటు చేయడానికి కూడా సిద్ధమేనని చెప్పారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో రెండు దశాబ్దాల స్నేహం ఉందని, ఆయనపై ఎప్పుడూ విమర్శలు చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయనని విజయసాయిరెడ్డి అన్నారు. అయితే విజయసాయిరెడ్డి తాను పార్టీ పెట్టినా రాజకీయంగా ఏ మేరకు నిలదొక్కుకుంటారు? లేక పవన్ తో సత్సంబంధాలున్న కారణంతో జనసేనలో చేరతారా? అన్నది త్వరలోనే తేలనుంది. పార్టీ పెడితే చేతులు కాల్చుకున్నట్లేనన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# కొత్త జిల్లాలు... కొత్త మండలాలు...

**విజయవాడ, నవంబర్26, పెన్ పవర్:** పీలో కొత్తగా మరో మూడు జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. మదనపల్లె, మార్కాపురం, పోలవరం జిల్లాల ఏర్పాటుకు చంద్రబాబు ఆమోదం తెలిపారు. జిల్లాల పునర్విభజనపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘంతో సీఎం చంద్రబాబు నాయుడు గత రెండు రోజులుగా సమీక్షలు జరుపుతున్నారు. అనంతరం రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా, మదనపల్లె, మార్కాపురం జిల్లాల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. అలాగే అద్దంకి, పీలేరు, బనగానపల్లె, మడకశిర, నక్కపల్లి రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా మరో మూడు జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాల ఏర్పాటుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. జిల్లాల పునర్విభజన, కొత్త మండలాల ఏర్పాటుపై నియమించిన మంత్రివర్గ ఉపసంఘంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత రెండు రోజులుగా సమీక్షలు జరుపుతున్నారు. కేబినెట్ సబ్ కమిటీ సమర్పించిన నివేదికపైనా చర్చించారు. ఈ క్రమంలోనే ఏపీలో కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. రంపచోడవరం జిల్లా కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే ముందుగా ప్రచారంలో ఉన్నట్లుగానే మార్కాపురం, మదనపల్లె జిల్లాల ఏర్పాటుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.మరోవైపు ఏపీలో కొత్తగా మరో ఐదు రెవెన్యూ డివిజన్లు కూడా ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రతిపాదనకు కూడా సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారు. ప్రకాశం జిల్లాలో అద్దంకి, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర, అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే కొత్తగా ఏర్పాటు చేసే మదనపల్లె జిల్లాలో పీలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు చంద్రబాబు ఆమోదం తెలిపారు. నంద్యాల జిల్లాలో కొత్తగా బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అంగీకారం తెలిపారు. వీటితో పాటుగా కర్నూలు జిల్లాలోని ఆదోని మండలం విభజించేందుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆదోని మండలం విభజించి పెద్దహరివనాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేయనున్నారు.మరోవైపు రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన, కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటుపై అధ్యయనం చేసేందుకు మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడుతోమంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ వివిధ ప్రాంతాలలో పర్యటించి అభిప్రాయాలను తెలుసుకుంది. అనంతరం నివేదిక తయారు చేసిన మంత్రుల కమిటీ ఏపీ ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికపై సీఎం చంద్రబాబు నాయుడు గత రెండు రోజులుగా కసరత్తు చేశారు. అనంతరం మార్కాపురం ప్రజల చిరకాల కోరికను నెరవేరిస్తూ మార్కాపురం జిల్లా ఏర్పాటుచేసేందుకు అంగీకరించారు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో ఉన్న మదనపల్లెను కొత్త జిల్లాగా ఏర్పాటు చేయనున్నారు. అలాగే రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు చంద్రబాబు పచ్చజెండా ఊపారు.

**ఏపీలో కొత్త జిల్లాలు**

మార్కాపురంద,,మదనపల్లె,,పోలవరం,ఏపీలో కొత్త రెవెన్యూ డివిజన్లు,అద్దంకి,నక్కపల్లి,పీలేరు,బనగానపల్లె,మడకశిర,కొత్త మండలం,కర్నూలు జిల్లా ఆదోని మండలంలోని పెద్దహరివనం

## CSK ప్లేయర్ ఊచకోత.. మినీ ఆక్షన్‌కు ముందు 31 బంతుల్లోనే సెంచరీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ కు ముందు చెన్నై సూపర్ కింగ్స్ యువ ఆటగాడు ఉర్విల్ పటేల్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ప్రస్తుతం జరుగుతున్న సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఈ గుజరాత్ ఆటగాడు కేవలం 31 బంతుల్లో సెంచరీ కొట్టి సూపర్ కింగ్స్ ఫ్యాన్స్ ను ఖుషీ చేశాడు. హైదరాబాద్‌లోని జింఖానా మైదానంలో సర్వీసెస్‌తో జరిగిన ఈ మ్యాచ్ లో బౌండరీల వర్షం కురిపించి 37 బంతుల్లో 119 పరుగులు చేశాడు. ఉర్విల్ ఇన్నింగ్స్ లో 10 సిక్సర్లతో పాటు 12 ఫోర్లున్నాయి. గత సీజన్ లో ఉర్విల్ పటేల్ 28 బంతుల్లోనే సెంచరీ కొట్టి ఫాస్టెస్ట్ సెంచరీ కొట్టిన భారత ప్లేయర్ గా నిలిచాడు. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన సర్వీసెస్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 182 పరుగుల భారీ స్కోర్ చేసింది. భారీ లక్ష్యాన్ని గుజరాత్ అలవోకగా ఛేజ్ చేసింది. తొలి వికెట్ కు ఉర్విల్ పటేల్, ఆర్య దేశాయ్ ఏకంగా 174 పరుగులు జోడించి జట్టును ఈజీ విక్టరీ అందించారు. ఉర్విల్ పటేల్ ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరపున ఆడుతున్నాడు. ఐపీఎల్ 2025 మధ్యలో ఈ గుజరాత్ వికెట్ కీపర్-బ్యాటర్ రూ.30 లక్షలకు చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో చేరాడు. వంశ్ బేడీ స్థానంలో ఉర్విల్ పటేల్ జట్టులోకి వచ్చాడు. గత సీజన్ లో సూపర్ కింగ్స్ తరపున

మూడు మ్యాచ్ లాడిన ఉర్విల్.. మూడు ఇన్నింగ్స్ ల్లో 68 పరుగులు చేశాడు. ఐపీఎల్ 2023లో గుజరాత్ టైటాన్స్ జట్టులో ఉన్న ఉర్విల్ పటేల్ కు ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు. గుజరాత్‌కు చెందిన వికెట్ కీపర్-బ్యాటర్ ఉర్విల్ పటేల్.. 2024 సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో 28 బంతుల్లోనే త్రిపురపై సెంచరీ కొట్టి ఇండియన్ క్రికెట్ చరిత్రలోకి ఫాస్టెస్ట్ సెంచరీ కొట్టిన బ్యాటర్ గా చరిత్ర సృష్టించాడు. అంతే కాదు ఈ సెంచరీ గాలివాటం కాదని నిరూపిస్తూ ఆ తర్వాత జరిగిన మ్యాచ్ లో 36 బంతుల్లోనే సెంచరీ చేసి ఆశ్చర్యపరిచాడు. దీంతో ఉర్విల్ పటేల్ ను రూ. 30 లక్షలకు CSK తమ జట్టులోకి చేర్చుకుంది.

## సౌతాఫ్రికాపై వైట్ వాష్.. పాకిస్థాన్, శ్రీలంక కంటే వెనక పడిన టీమిండియా



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 లేటెస్ట్ పాయింట్స్ టేబుల్ లో టీమిండియా ఐదో స్థానికి పడిపోయింది. బుధవారం (నవంబర్ 26) గౌహతి వేదికగా సౌతాఫ్రికాతో ముగిసిన రెండో టెస్టులో ఘోర ఓటమి తర్వాత నాలుగో స్థానంలో ఉన్న టీమిండియా ఐదో స్థానానికి పడిపోయింది. సౌతాఫ్రికాతో రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ కు ముందు మూడో స్థానంలో ఉన్న భారత జట్టు రెండు టెస్టులు ఓడిపోయి క్లీన్ స్వీప్ కావడం వలన రెండు స్థానాలు దిగజారి ఐదో ర్యాంక్ తో సరిపెట్టుకుంది. ఇండియా (48.15) పాయింట్ల శాతం 50 శాతం కంటే తక్కువగా ఉంది. టీమిండియా ఓటమి పాకిస్థాన్ కు కలిసొచ్చింది. ఇండియా ఐదో స్థానానికి పడిపోవడంతో పాకిస్థాన్ నాలుగో స్థానానికి చేరుకుంది. ఇండియాను క్లీన్ స్వీప్ చేసిన సౌతాఫ్రికా రెండో స్థానికి చేరుకుంది. తొలి టెస్టుకు ముందు నాలుగో స్థానంలో ఉన్న సఫారీలు టీమిండియాపై 2-0తో విజయం సాధించడంతో 75 శాతం పాయింట్ల శాతంతో టాప్-2కు దూసుకెళ్లారు. వెస్టిండీస్‌పై ఆస్ట్రేలియా జూలై నెలలో మూడు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 3-0 తేడాతో విజయం సాధించిన తర్వాత.. ఇటీవలే యాషెస్ లో తొలి టెస్ట్ గెలుపుతో 100 శాతం విజయాలతో అగ్రస్థానంలో కొనసాగుతుంది. శ్రీలంక మూడో స్థానంలోనే కొనసాగుతోంది. ఇంగ్లాండ్ ఆరు, బంగ్లాదేశ్ ఏడో స్థానంలో నిలిచాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ సైకిల్‌లో 5 టెస్టు మ్యాచ్ లాడిన విండీస్ జట్టు ఐదు మ్యాచ్ ల్లోనూ ఘోరంగా ఓడిపోయింది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ లో భాగంగా ఇంగ్లాండ్ తో ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 2-2 తో సమం చేసుకొని మూడో స్థానంలో నిలిచిన టీమిండియా.. ఆ తర్వాత వెస్టిండీస్ పై రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 2-0తో క్లీన్ స్వీప్ చేసి మూడో స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. విండీస్ పై రెండో టెస్టులో విజయం తర్వాత పాయింట్ల శాతం (%ూజు%) 55.56 నుండి 61.90కి పెరిగింది. సౌతాఫ్రికాపై రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను వైట్ వాష్ కావడంతో ఐదో స్థానానికి పడిపోయింది. ఇండియా ఇప్పటివరకు డబ్ల్యూటీసిలో 9 టెస్ట్ మ్యాచ్ లాడింది. వీటిలో నాలుగు గెలిచి నాలుగు మ్యాచ్ ల్లో ఓడిపోయింది. ఓవరాల్ గా 48.15 పాయింట్లతో ఐదో స్థానంలో ఉంది.

## పాకిస్థాన్ కాదు ఆ జట్టునే వరల్డ్ కప్ ఫైనల్లో ఓడించాలి: టీమిండియా కెప్టెన్




**హైదరాబాద్ పెన్ పవర్:** 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో టీమిండియా ఓటమిని అభిమానులు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతన్నారు. ఫామ్ లో ఉన్న మన ఆటగాళ్లు సొంత గడ్డపై ఈ సారి కప్ కొట్టడం గ్యారంటీ అనుకున్న ఫ్యాన్స్ కు నిరాశే మిగిలింది. అంచనాలకు తగ్గట్టుగానే ఫైనల్ కు వెళ్లిన రోహిత్ సేన ఆస్ట్రేలియా అడ్డంకిని అధిగమించలేకపోయింది.
వరుసగా 10 మ్యాచ్ ల్లో గెలిచి రాయల్ గా ఫైనల్లో అడుగుపెట్టినా తుది సమరంలో ఆస్ట్రేలియా చేతిలో అనూహ్యంగా ఓడిపోయారు. అహ్మదాబాద్ నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో ఆస్ట్రేలియా 6 వికెట్ల తేడాతో భారత్ పై గెలిచి ఆరోసారి ప్రపంచ ఛాంపియన్ గా అవతరించింది.

2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్ ఓటమిపై టీమిండియా టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ రివెంజ్ తీర్చుకునే ఆలోచనలో ఉన్నాడు. మంగళవారం (నవంబర్ 25) టీ20 ప్రపంచ కప్ షెడ్యూల్, వేదికలను ప్రకటించిన కార్యక్రమంలో సూర్యకుమార్ యాదవ్ కు "వరల్డ్ కప్ ఫైనల్ ఎవరితో ఆడాలనుకుంటున్నారు" అనే ప్రశ్న ఎదురైంది. దీనికి సూర్య స్పందిస్తూ ఆస్ట్రేలియా ఫైనల్ కు రావాలి. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఓడించాలి అని తన అభిప్రాయాన్ని తెలిపాడు. మరోవైపు రోహిత్ శర్మ గతం గతమే. ఖచ్చితంగా ఇండియా ఫైనల్స్ కు వచ్చి టైటిల్ గెలవాలని రోహిత్ చెప్పుకొచ్చాడు. ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్%-%2026 షెడ్యూల్‌ను మంగళవారం (నవంబర్ 25) రిలీజ్ చేసింది. ఇండియా, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిచ్చే ఈ మెగా టోర్నీ వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనుంది. ఎప్పుడూ లేని విధంగా టోర్నీలో 20 జట్లు తొలిసారి తలపడుతున్నాయి. టోర్నీ ఇండియాలో జరగనుండడంతో భారీ హైప్ నెలకొంది. గ్రూప్%-%ఎలో ఇండియా, పాకిస్తాన్, అమెరికా, నెదర్లాండ్స్, నమీబియా ఉన్నాయి. గ్రూప్%-%బిలో శ్రీలంక, ఆస్ట్రేలియా, ఐర్లాండ్, జింబాబ్వే, ఒమన్ ఉన్నాయి. అంచనాలకు తగ్గట్టు ఆడితే ఇండియా, ఆస్ట్రేలియా జట్లు ఫైనల్ కు రావొచ్చు. ఒకవేళ ఆస్ట్రేలియా ఫైనల్ కు వస్తే టీమిండియా రివెంజ్ తీర్చుకుంటుందో లేదో చూడాలి.

## కీర్తి సురేష్.. ఇది ఊహించలేదుగా!



స్టార్ హీరోయిన్, ముద్దుగుమ్మ కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పినా తక్కువే. తన అందం, అభినయంతో స్పెషల్ ఫ్యాన్ బేస్ ను సొంతం చేసుకున్న అమ్మడు బ్యూటీనెస్ కు ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. ఎంతో మంది మదిని దోచుకున్న బ్యూటీకి టాలీవుడ్, కోలీవుడ్ తోపాటు బాలీవుడ్ లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని చెప్పాలి. అయితే సోషల్ మీడియాలో కీర్తి సురేష్ యమా యాక్టివ్. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పోస్టులు పెడుతుంటారు. నయా ఫోటో షూట్ ను షేర్ చేసే అమ్మడు.. రీసెంట్ గా ఊహించని లుక్ లో కనిపించారు. ట్రెండీ డ్రెస్ లో దిగిన పిక్స్ ను షేర్ చేయగా.. అవి ఇప్పుడు నెట్టింట ఫుల్ వైరల్ గా మారాయి. తెగ చక్కర్లు కొడుతున్నాయి. తన అప్ కమింగ్ మూవీ రివాల్వర్ రీటా ప్రమోషన్స్ లో భాగంగా.. ఎల్లో కలర్ లో తీసుకున్న ఫోటోలు పోస్ట్ చేశారు కీర్తి సురేష్. దీంతో పిక్స్ సూపర్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మేడమ్ అదరిపోయాయి పిక్స్ అంటూ సందడి చేస్తున్నారు. క్యాప్షన్ కూడా బాగుందని సినీ ప్రియులు చెబుతున్నారు. మోడ్రన్ లుక్ వావ్ అనిపించేలా ఉందని అంటున్నారు. అయితే రీటా రివాల్వర్ మూవీతో కీర్తి సురేష్.. మరికొద్ది రోజుల్లో వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో సందడి చేయనున్నారు. నవంబర్ 28వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతున్న ఆ సినిమా.. యాక్షన్ %డ% కామెడీ కథతో రూపొందుతున్నట్లు ట్రైలర్ ద్వారా అర్థమవుతోంది. అదే సమయంలో తెలుగులో అనేక సినిమాలతో అందరినీ ఆకట్టుకున్న అమ్మడు.. ఇప్పుడు చిన్న గ్యాప్ తర్వాత మళ్లీ టాలీవుడ్ లో సందడి చేయనున్నారు. స్టార్ హీరో విజయ్ దేవరకొండతో వర్క్ చేస్తున్నారు. రవికిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్న రౌడీ జనార్ధన్ మూవీలో విజయ్ సరసన ఫిమేల్ లీడ్ రోల్ లో యాక్ట్ చేస్తున్నారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఆ సినిమాను నిర్మిస్తుండగా.. ఆయన నిర్మాణంలో మరో మూవీలో కూడా కీర్తి యాక్ట్ చేయనున్నారని తెలుస్తోంది. బలగం మూవీతో సూపర్ హిట్ అందుకున్న వేణు ఎల్దండి డైరెక్ట్ చేయనున్న ఎల్లమ్మ సినిమాలో నటిస్తారని ప్రచారం జరుగుతోంది. కానీ ఆ సినిమాపై ఇంకా ఎలాంటి అప్డేట్ రాలేదు. మరి అప్ కమింగ్ మూవీస్ తో కీర్తి ఎలాంటి హిట్స్ అందుకుంటారో వేచి చూడాలి.





Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com